## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:349 | మంగళవారం,జూలై 22, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ - అమరావతి డిక్లరేషన్

## క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల



గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. పేజి 2లో

## మద్యం దోపిడీని రికవరీ చేయాలి

### రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించాలి: యనమల



ఏపీ మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని లేదా కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేశారు. 3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే.. ప్రధాన లబ్ధిదారుడు జగనే అని యనమల అన్నారు. పేజి 2లో

## జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలి: యనమల



మిగతాది 2లో

## భారతీయ చెస్‌కు గర్వకారణం.. కోనేరు హంపిపై చంద్రబాబు ప్రశంసలు



అమరావతి: అంతర్జాతీయ వేదికపై కోనేరు హంపి మరింత ప్రకాశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లు ఆకాంక్షించారు. ఫీడే వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరిన తొలి భారత మహిళగా ఆమె అరుదైన రికార్డు సాధించారని అభినందించారు. పేజి 2లో

## ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష

మిగతాది 2లో

## దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు..

పంచాయతీలో.. "ప్రథమ పౌరుడు".. సర్పంచ్, ప్రజలకు, పంచాయతీకి ఇతను చేయవలసిన పనులు సిటిజన్ పట్టిక ఎక్కడ..?? 2లో



## రుణమాఫీ చేసింది 30 పైసలు.. ఎగ్గొట్టింది 70 పైసలు: హరీశ్‌రావు

ప్రజ్ఞాపూర్: భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళ్లు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపుర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. 2లో..



# ఏటీసీల్లో ఫార్మా, లైఫ్‌సైన్సెస్ కోర్సులు నిర్వహించాలి



- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు, శిక్షణ ఇవ్వాలి.
- ఏటీసీల అభివృద్ధి పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి.
- ఏటీసీ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు.
- ఏటీసీల పూర్తికి అవసరమైతే నైపుణ్యం ఉన్న సంస్థల సహకారం తీసుకోవాలి.

హైదరాబాద్: పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ), తెలంగాణ రైజింగ్-2047పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలన్నారు. ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.

3 దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎంకు అధికారులు వివరించారు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటివరకు 49 అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సీఎం మాట్లాడుతూ.. ఏటీసీల పూర్తికి అవసరమైతే నైపుణ్యం ఉన్న సంస్థల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2లో

# సంపాదకీయం

## వక్ర మార్గంలో మన విదేశాంగ విధానం




ఈ మధ్య కాలంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం ఎంతగా భ్రష్టు పట్టి పోయిందంటే దానిని వివరించడానికి మాటలు చాలవు. గాజాలో తక్షణమే కాల్పుల విరమణను పాటించాలని ఐరాస సర్వసభ్య సమావేశం జూన్ 13న జరిగినప్పుడు స్పెయిన్ తీర్మానాన్ని ప్రతిపాదించింది. "ఆకలితో ప్రజానీకాన్ని మాడ్చి చంపడం" ఒక యుద్ధరంగ ఎత్తుగడగా ఇజ్రాయిల్ అనుసరిస్తోందంటూ ఆ తీర్మానం ఇజ్రాయిల్‌ను తీవ్రంగా అభిశంసించింది. 193 సభ్య దేశాలకు గాను 149 దేశాలు ఆ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి. 12 దేశాలు వ్యతిరేకించాయి. 19 దేశాలు గైర్హాజరయ్యాయి. భారతదేశం తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయకపోగా గైర్హాజరైంది.

ఇంతకన్నా సిగ్గు చేటైన విషయం మరొకటి ఉండదు. అక్కడ గాజాలో 20 లక్షల మంది ప్రజానీకానికి ఆహారం అందకుండా చేసి వారిని సామూహికంగా చావు వైపు నెడుతూ, మరోపక్క వారి మీద దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ దారుణాన్ని తక్షణమే అడ్డుకోవలసిన సందర్భం ఇది. తక్షణ కాల్పుల విరమణ అందుకు వెంటనే జరగాలి. అందుకోసం ప్రతిపాదించిన తీర్మానం మీద ఓటు చేయకుండా భారతదేశం గైర్హాజరవడం దారుణం. నిజానికి ఆరు నెలల ముందు భారతదేశం తీసుకున్న వైఖరికి కూడా ఇది భిన్నంగా ఉంది. డిసెంబర్ 2024లో తక్షణమే గాజాలో కాల్పుల విరమణ జరగాలని చేసిన తీర్మానానికి అనుకూలంగా భారతదేశం ఓటు చేసింది. ఇప్పుడు యావత్తు ఆసియా ఖండం లోని దేశాలూ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేస్తే కేవలం భారతదేశం, తైమర్-లెస్టె మాత్రమే గైర్హాజరయ్యాయి! జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు అమెరికాకు గట్టి మిత్రులు. ఆ రెండూ కూడా తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి.

నెతన్యాహు పాలస్తీనాను పూర్తిగా భూమండలం మీద లేకుండా తుడిచిపెడతానని చేసిన ప్రకటనకు ట్రంప్ తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు. దీని తర్వాత భారతదేశం మరింతగా ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని తీసుకుంది. పాలస్తీనా, ఇజ్రాయిల్ దేశాలు రెండూ ఉనికిలో కొనసాగాలన్న వైఖరిని అమెరికా బలపరచబోదని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఒక బానిస మాదిరిగా ట్రంప్ నకు విశ్వాసపాత్రంగా వ్యవహరించడం కోసం మోడీ ప్రభుత్వం ఎప్పటి నుంచో భారతదేశం పాలస్తీనా విషయంలో అనుసరిస్తున్న సూత్రబద్ధ వైఖరిని విడనాడి సామ్రాజ్యవాదుల జాతిహనన దురాగతాలకు కొమ్ము కాస్తోంది.

జూన్ 14న షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సివో) సమావేశం ఇరాన్ పై ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడులను ఖండించింది. ఆ దాడులు ఐరాస నియమావళిని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించాయని ఆ ప్రకటన పేర్కొంది. వెంటనే భారత ప్రభుత్వం ఆ ప్రకటనతో తనకేమీ సంబంధం లేదని, ఆ ప్రకటనను ఇచ్చే ముందు తమను ఎవరూ సంప్రదించలేదని ప్రకటించింది. నిజానికి ఇరాన్ ఎస్‌సివో లో ఒక సభ్య దేశంగా ఉంది. తమ తోటి సభ్య దేశం మీద దాడి జరిగినప్పుడు స్పందించాలన్న కనీస స్పృహను సైతం భారత ప్రభుత్వం కోల్పోయింది. పైగా ఇరాన్ తో భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. కాని మన మిత్ర దేశంపై జరిగిన సైనిక దాడిని మోడీ ప్రభుత్వం ఖండించలేదు. అదే జపాన్ వైఖరిని చూడండి. ఎంత తేడా ఉందో! జపాన్ అమెరికాతో క్వాడ్ లో వ్యైహాత్మక సైనిక భాగస్వామి. అమెరికాకు సన్నిహిత మిత్రుడు. కాని ఇరాన్ మీద ఇజ్రాయిల్ దాడి చేసినప్పుడు ఆ దాడిని ఖండించింది. అది ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తోందని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అది విరుద్ధం అని ప్రకటించింది.

జూన్ 22న అమెరికా ఇరాన్ లోని మూడు అణు స్థావరాల మీద బాంబుల దాడికి దిగింది. ఈ దాడి అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు, సాంప్రదాయాలకు పూర్తి విరుద్ధం. కాని భారతదేశం మాత్రం మౌనంగా ఉండిపోయింది. ఇరాన్ అధ్యక్షుడితో టెలిఫోన్‌లో మాట్లాడుతూ మన ప్రధాని మోడీ తన ఆందోళనను వెలిబుచ్చారు. ఉద్రిక్తతలను తగ్గించాలని కోరారు. అంటే ఎవరైతే దాడులకు బలి అయ్యారో, వారికే తమను తాము రక్షించుకునే ప్రయత్నాలు ఏవీ చేయవద్దని కోరారన్నమాట! రియో డి జెనెరో లో (బ్రెజిల్) మోడీ తన ప్రసంగంలో ఇరాన్ పై ఇజ్రాయిల్ చేసిన దాడి గురించి ఎలాంటి ప్రస్తావనా తేలేదు. కాని ఆ శిఖరాగ్ర సమావేశం చేసిన ప్రకటన మాత్రం ఇజ్రాయిల్ ఇరాన్‌పై చేసిన దాడిని ఖండించింది. అంటే బ్రిక్స్ లోని తక్కిన పది సభ్య దేశాలూ భారతదేశం వైఖరితో ఏకీభవించలేదన్న మాట.

జులై 1న వాషింగ్టన్ లో జరిగిన క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం చైనాపై ఎక్కుపెడుతూ అది భద్రతకు ముప్పుగా పరిణమించిందని వ్యాఖ్యానించింది. దాని ఆర్థిక బలాన్ని, మిత్రులను బలహీన పరచాలని తీర్మానించింది. క్వాడ్ తరువాయి సమావేశం ఈ సంవత్సరంలో ఢిల్లీలో జరగబోతోంది. ట్రంప్ ఎలాగైనా ఆ సమావేశానికి హాజరు అయ్యేట్టు చూసేందుకు భారతదేశం నానా తంటాలూ ఇప్పటి నుంచీ పడుతోంది. అంటే మన భారత దేశ విదేశాంగ విధానం మితవాద దిశగా ఎంతగా మొగ్గుతోందో, ట్రంప్ ను సంతృప్తి పరచడానికి మోడీ ప్రభుత్వం ఎంత ఆరాటపడుతోందో, అందుకోసం ఎంత లొంగుబాటుతనాన్ని ప్రదర్శిస్తోందో అర్థం ఔతోంది.

ఇక వాణిజ్య సుంకాల విషయంలో ట్రంప్ చేస్తున్న డిమాండ్ల విషయంలోనూ మోడీ ప్రభుత్వం ఒక గట్టి వైఖరిని అవలంబించలేకపోతోంది. తాను ప్రకటించిన సుంకాల పెంపు అమలు కావడానికి ట్రంప్ 90 రోజుల గడువు ప్రకటించాడు. అది జులై 9తో ముగిసింది. ఆలోపే ఏదో ఒక విధంగా, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని, అందుకోసం అమెరికా షరతులకు తలవొగ్గడానికైనా సిద్ధపడాలని మోడీ ప్రభుత్వం భావించింది. ఐనప్పటికీ ఇంతవరకూ ఆ ఒప్పందం కుదరనేలేదు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా వంకరదారి పట్టిందన్నది స్పష్టం అయింది. భారత-పాక్ దేశాలను రెండింటినీ తన చెప్పుచేతల్లో ఉంచుకుని రెండు దేశాల మధ్య సంబంధాల విషయంలో తానే మధ్యవర్తిగా వ్యవహరించాలన్న ట్రంప్ వ్యూహానికి అనుగుణంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

మన విదేశాంగ విధానం ఇంతగా భ్రష్టు పట్టిపోవడం వెనుక ప్రధాన కారణం మన దేశాన్ని అమెరికాకు జూనియర్ భాగస్వామిగా చేయాలన్న మోడీ ప్రయత్నమే. మన దేశ రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ త్వరలో అమెరికన్ విదేశాంగ కార్యదర్శితో భేటీ కానున్నాడు. అప్పుడు మరో పదేళ్ళపాటు అమెరికా-భారత సైనిక సహకార ఒడంబడికను పొడిగించే పత్రం మీద సంతకం పెట్టబోతున్నాడు. గత ఫిబ్రవరిలో మోడీ అమెరికా పర్యటించినప్పుడు భారీ స్థాయిలో అమెరికన్ మిలిటరీ పరికరాలను కొనుగోలు చేయడానికి అంగీకరించి వచ్చాడు. జూన్‌లో ఇక్కడికి వచ్చిన అమెరికన్ వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ భారతదేశం ఇంకా రష్యా నుండి మిలిటరీ పరికరాలను కొనుగోలు చేస్తున్నందుకు తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చాడు.

# దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు..

**పంచాయతీలో.. "ప్రథమ పౌరుడు".. సర్పంచ్, ప్రజలకు, పంచాయతీకి ఇతను చేయవలసిన పనులు సిటిజన్ పట్టిక ఎక్కడ..??**
**ఏ పనికి ఎవరిని సంప్రదించాలో, గ్రామపంచాయతీలో సిటిజన్ పట్టికలు ఉంటాయా..??**
**మన సచివాలయం.. "మన ఊరి అభివృద్ధి బాటకు".. చిహ్నాలు వీళ్లు..!!**
**మీ ఊరు సచివాలయం సంబంధించి ఎంత మంది అధికారులు ఉంటారో మీకు తెలుసా..!!**
**వీళ్ళందరూ విధులకు హాజరైంది.. ప్రజలకు చేసే సేవ పట్టిక సచివాలయలో కనపడదే ఆఫీసర్ల వారు..??**

మొదటిపేజీ తరువాయి
అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 21 జనసముద్రం న్యూస్
ఒక గ్రామంలో... ఎంత మంది అధికారులు ఉంటారు
సర్పంచ్ 1
ఉప సర్పంచ్ 1
వార్డ్ సభ్యులు 12 అంతకన్నా ఎక్కువ
యం.పి.టి.సి 1 & 2
కారోబర్ 1
కార్యదర్శి 1
వి.ఆర్.ఓ 1
వి.ఆర్.ఏ 1
డిజిటల్ అసిస్టెంట్ 1
ఇంజనీరింగ్ అసిస్టెంట్ 1
సర్వేయర్ 1
ఏ.ఎన్.యం 1
టీచర్లు 8 అంతకన్నా ఎక్కువ
షకిదర్(నీటిపారుదల) 1&2
లైన్ మెన్ 1
హెల్పర్ 1
వి.సి.ఓ(సాక్షరభారతి) 2
వేటర్నిటీ అసిస్టెంట్ 1
మహిళ పోలీస్ ఆపిసర్ 1
ఫీల్డ్ అసిస్టెంట్ 1
AEOఅసిస్టెంట్(అగ్రి)1
ఆర్టికాల్చర్ (నర్సరీ) 1
సుంకరులు(సపాయి) 2
ఐకేపీ అధ్యక్షులు 2
ఆశా వర్కర్స్ 2
ఐకేపీ యనిమేనేటర్(సి.ఏ) 2
వాటర్ మెన్ 1
రేషన్ షాప్ డీలర్ 2
విద్యావాలంటీర్స్ 1
మధ్యాన భోజనం 2




వీళ్ళంతా ప్రతి రోజు గ్రామ సచివాలయం లో సంతకాలు పెట్టి, వారి విధుల్లోకి పోవాలి,
కానీ ఎన్ని గ్రామలల్లో జరుగుతుంది..?
వీళ్ల ఫోన్ నంబర్లు గ్రామం లో ఎంత మంది వద్ద వున్నవి...? ఏ టైం లో ఉంటారు...? వీళ్ళతో పని ఉంటే ఎవర్ని సంప్రదించాలి...?
ఏ పని కి ఎవర్ని సంప్రదించాలో గ్రామ పంచాయితీ లో సిటిజన్ పట్టికలు ఉన్నాయా...? దరఖాస్తు చేసిన తర్వాత ఎన్ని రోజుల్లో పని పూర్తి అవుతుందో తెలిపే సిటిజెన్ చార్ట్ లు ఉన్నాయా..? ఎండిఓ, ఎమ్మార్వో, ఆర్డీవో కలెక్టర్ వారు.. మీరే ప్రజలకు తెలియజేయాలి
ఇక పోతే "దేశానికీ పట్టు కొమ్మలు గ్రామాలు " అని అంటారు,
కానీ ఇన్ని శాఖలు(ఇంకా ఉన్నాయి కావచ్చు) ఎన్ని కొమ్మలు(శాఖలు) ప్రతి రోజు పని చేస్తున్నవి? దాదాపు 50 మందికి పైగా ప్రభుత్వ సిబ్బంది ఉంటారని తెలుసా? ఎంత మందికి అందుబాటు లో ఉంటున్నారు? చెప్పండి సుపీరియర్ ఆఫీసర్ల వారు
చదివి ఆశ్చర్యపోవడం కాదు, గ్రామాలలో చదువుకున్న విద్యావంతులు ప్రశ్నించడం తెలుసుకోండి... లేనియెడల ఇన్కమ్ టాక్స్ లంటూ, జిఎస్టి లంటూ, మనం పీల్చుకునే గాలి కూడా జీఎస్టీలు వేసే రోజు వస్తుంది.. గమనించగలరు.. అంటున్న మేధావులు, విద్యావంతులు.. చెప్పుకొస్తున్నారు

# మద్యం దోపిడీని రికవరీ చేయాలి

మొదటిపేజీ తరువాయి
ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారానే ప్రజాస్వామ్య పక్రియలో ఎన్నికల్లో ప్రజలు వారిని శిక్షించగలరని తెలిపారు. కక్షపూరిత కేసని వైకాపా నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే అని అన్నారు. తప్పుడు మార్గాన్ని అనుసరించే వాళ్లు.. శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈక్రమంలో ప్రజలను మోసం చేసి మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లను రాష్ట్ర
ప్రభుత్వం వసూలు చేయాలని యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వానికి సూచించారు.

## జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలి: యనమల

మొదటిపేజీ తరువాయి
అమరావతి: ఏపీ మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని లేదా కొత్త చట్టం తీసుకురావాలని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు సూచించారు. హత్య చేసే వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని గుర్తుచేశారు.
3,500 కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే.. ప్రధాన లబ్ధిదారుడు జగనే అని యనమల అన్నారు. ప్రజలను మోసం చేసిన వారిని న్యాయ విచారణతో పాటు ప్రజాకోర్టులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారానే ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికల్లో ప్రజలు వారిని శిక్షించగలరని తెలిపారు. కక్షపూరిత కేసని వైకాపా నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే అని అన్నారు. తప్పుడు మార్గాన్ని అనుసరించే వాళ్లు.. శిక్ష నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. జగన్ నేతృత్వంలో చాలా మంది ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మింగేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

# ఏటీసీల్లో ఫార్మా, లైఫ్‌సైన్సెస్ కోర్సులు నిర్వహించాలి



మొదటిపేజీ తరువాయి
ఏటీసీల్లో ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ కోర్సులు నిర్వహించాలన్నారు.
జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. స్థలం కేటాయింపు, అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.
గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధిగిగ్ వర్కర్స్ ప్రతిపాదిత పాలసీని అధికారులు సీఎంకు వివరించారు. సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. వారికి ప్రమాద, వైద్య బీమా సౌకర్యాలు కూడా కల్పించాలని చెప్పారు.

## భారతీయ చెస్‌కు గర్వకారణం.. కోనేరు హంపిపై చంద్రబాబు ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి
హంపి సాధించిన విజయం పట్ల గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు.. భారతీయ చెస్‌కు గర్వకారణమైన క్షణం అని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. టైటిల్‌ను ఇంటికి తీసుకురావాలని కోరారు.అగ్రశ్రేణి చెస్ క్రీడాకారిణి, గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తోంది. గత ఏడాది ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా నిలిచిన ఆమె.. ఇప్పుడు ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ సెమీఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది.

# ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి
అమరావతి: ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నూతన విధానం రూపొందించాలని సూచించారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల దిగుమతులు తగ్గించడం, ఉత్పత్తి పెంచడం, ఎగుమతుల లక్ష్యంగా నూతన విధానం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ - అమరావతి డిక్లరేషన్

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫాస్ట్రక్చర్ ఏర్పాటు-చేయాలని ప్రణాళిక చేశారు.
గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆటోను ఢీకొన్న లారీ..

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురి దుర్మరణం



శావల్యాపురం: పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. శావల్యాపురం మండలం కలమర్లపూడి వద్ద ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు మృతులు బ్రహ్మయ్య, నాగమూర్తమ్మ, రమణ, ముత్యాలమ్మగా గుర్తించారు. వీరంతా కారుమంచి గ్రామంలోని బీసీ కాలనీకి చెందినవారు. ఆటోలో కారుమంచి నుంచి వినుకొండకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు:పల్లా దేవేందర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ జులై 22 నల్గొండ జిల్లా.దేవరకొండ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని సిమెంటు దిగుమతి హమాలి రేట్లు పెంచుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి. తెలిపారు. సోమవారం దేవరకొండ లోని ప్రజా భవన్ లో జరిగిన సిమెంట్ షాప్ ల యాజమాన్యం మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లా పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గత లో




ఉన్నటువంటి రేట్లపై 16% ఆధనంగా పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి దిగుమతి హమాలి రేట్ల తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల లక్షలాదీ మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కోశాధికారి జె వెంకట్రాములు, మండల కార్యదర్శి ఏ మల్లయ్య, సిమెంట్ షాప్ యజమానులు మారుపాక సురేష్ గౌడ్, కుంచకూరి ఆనంద్, నీల బాలస్వామి, బూరుగు రవి కుమార్, హమాలి యూనియన్ అధ్యక్షులు నీల వెంకటయ్య ,కార్యదర్శి గోదాసి కృష్ణయ్య , దోమల వెంకటయ్య, యాదయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# Q న్యూస్,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దాడి పై స్పందించిన శాసనమండలి చైర్మన్: గుత్త సుఖేందర్ రెడ్డి

జన సముద్రం న్యూస్ జూలై 22. నల్గొండ జిల్లా



మాది పెద్దల సభ...! గౌరవ సభ్యులు హుందాగా ప్రవర్తించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.కానీ దానికి భిన్నంగా ప్రవర్తించడం మనసుకి బాధను కలిగిస్తుంది.చట్టసభల్లో జరిగితే ఒక విధంగా బయట జరుగుతే ఇంకో విధంగా ఉంటుంది.చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.వ్యక్తిగత దూషణలకు, దాడులకు పాల్పడడం మంచి సంస్కృతి కాదు.ఇటువంటి కార్యచరణ పెద్దల సభకు గౌరవం తగ్గించడం వంటిది.ఎవరు కంప్లైంట్ ఇచ్చిన చట్ట పరిధిలో ఉన్న చట్టపరమైన చర్యలు తప్పవు.చట్టసభల్లో జరిగితే ఇమ్మీడియట్ గా రియాక్షన్ ఉండేది.అన్నిటికంటే ప్రధానమైనటువంటిది సభ్యులు గౌరవప్రదంగా నడుచుకోవాల్సిన బాధ్యత ఉన్నది.అన్ని రాజకీయ పార్టీలలో ఇటువంటి చెడ్డ సంస్కృతి ఏర్పడుతుంది.ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డవారు తప్పనిసరిగా విజ్ఞతతో వ్యవహరించాలి

# సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంబించిన ఎమ్మెల్యేలు



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.22) జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణ కేంద్రంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంధ్య నర్సింగ్ హోమ్ పేరిట గత 25 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అధునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం,నర్సింగ్ బృందంచే వైద్య సేవలు అందిస్తారని అన్నారు.సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జనరల్ సర్జన్,జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్,గైనకాలజిస్ట్,ఆర్థో పెడిక్ సర్జన్,స్కిన్ స్పెషలిస్ట్,కార్డియాలజిస్ట్,ఈ ఎన్ టి సర్జన్,డెంటల్ సర్జన్ ల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా,డా.ఎం సుధీర్ రెడ్డి,డా.వి.సాయి కిరణ్,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తల శ్రీనివాస్,యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49 రద్దు చేయకపోతే ఐక్య పోరాటాలు తప్పవు

జన సముద్రం రామకృష్ణాపూర్ జూలై 21

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ లో భాగంగా మందమర్రి మండలం రామకృష్ణపూర్ లోని సింగరేణి సివిక్,రైల్వే సైడ్ అడ్డా లలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన,జీవో కాఫీల దగ్ధం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ అధ్యక్షులు గంధం రవి మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం ఆదివాసీ, పేదలను వారి గ్రామల నుండి,భూముల నుండి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగింది.వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 49 తీసుకురావడం జరిగింది.ఈ జీవో అమలు జరపడం కోసం దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తున్నది.దీని వలన 339 గ్రామాలు,3లక్షల ఎకరాల భూమిని ఆదివాసీలు,పేదలు



కోల్పోవడం జరుగుతుంది.మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే కవ్వల్ టైగర్ జోన్,ప్రాణహిత కృష్ణ జింకల ప్రాంతం,శివ్వారం మొసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరిగింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఆదివాసీలకు ,పేదలకు వ్యతిరేకంగా,వారి జీవితాలను పూర్తిగా నాశనం చేసేలా ఉన్నాయి.అలాగే కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు, బడాపెట్టుబడిదారులకు బానిసలను చేసే కుట్రలను,బిజెపి మోడీ ప్రభుత్వం,కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు



చేస్తున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ఆదివాసీ, గిరిజన,పేదలే కాకుండా కార్మికవర్గం సైతం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాలను విరమించుకోకుంటే ఐక్య పోరాటాలను ఉధృతం చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియు డివిజన్ అధ్యక్షుడు గందం రవి,మండల నాయకులు పెద్దలచ్చన్న,లక్ష్మి, స్వరూప,రాజేశ్వరి, రాజయ్య,బానయ్య, రవీందర్, వెంకటేష్వర్ రావు, నరేష్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు

జనసముద్రం న్యూస్ జులై 22 హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని(కె సి క్యాంప్) శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గాయత్రి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్.. దర్శనానంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

- 5,000 మంది యువత హాజరు.. పాల్గొన్న 85 కంపెనీలు

జనసముద్రం న్యూస్ జూలై 22 హుజురాబాద్

హుజురాబాద్ నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా, యువత ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 85 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు



నిర్వహించటంతో వాతావరణం ఉద్యోగ పండుగలా మారింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, "నిరుద్యోగ యువతకు దారి చూపించడమే నా కర్తవ్యం. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంది. ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలి," అని పిలుపునిచ్చారు. ఆయన స్పష్టం చేసిన విషయం ఏమిటంటే, ఎన్నికల తర్వాత పూర్తిగా అభివృద్ధి, సంక్షేమం కోసమే తన సేవలు అంకితమై ఉన్నాయని తెలిపారు.గ్రామాల నుండి యువత ఉత్సాహంగా తరలివచ్చారు. చాలామంది తాము నివసిస్తున్న గ్రామాల్లోనే ఉద్యోగం కావాలని భావించినా, ఎమ్మెల్యే యువతను హనుమకొండ, కరీంనగర్, హైదరాబాద్ వంటి పట్టణాల్లోనూ అవకాశాలను పట్టుకోవాలంటూ ప్రోత్సహించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న యువత కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే తరహాలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ నాయకులు, సర్పంచులు, వర్డ్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ దేవాలయం కు ?1,01,116 రూపాయలు అందజేసిన యూ ప్ టి వి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జూలై 22 వీణవంక



వీణవంక మండల కేంద్రంలోని కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొరకు ఆలయ కమిటీ సభ్యులు కనపర్తి గ్రామ ప్రజలందరూ కలిసి పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని మా గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మిస్తున్నాం కావున దేవాలయ నిర్మాణం కోసం మీవంతు ఆర్థిక సహాయంగా (విరాళంగా) అంద చేయాలని కోరగా తక్షణమే స్పందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరులచే దేవాలయ నిర్మాణం కోసం ?1,01,116/- ఒక లక్ష వేయి నూట పదహారు రూపాయల విరాళం ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కాకుండా గ్రామానికి గతంలో కరోనా సమయంలో కూడా మా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన విశాల హృదయం కలిగినవారు పాడి ఉదయ్ నందన్ రెడ్డి. మా గ్రామానికి అనేక విధాలుగా ఎన్నోసార్లు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారని అని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

- పల్లెర్ల అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.22) జనసముద్రం న్యూస్ భువనగిరి:-

ఈనెల 23,24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని,భూమి పంచాలని,జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు,పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు.1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి,శ్రమ దోపిడీకి,సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని



అన్నారు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి ఇండ్లు,ఇండ్ల స్థలాలు,దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు.కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు.ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్రకమిటీ సమావేశాల్లో చర్చిస్తారని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కూడా పాల్గొంటున్నారని తెలియజేశారు.

# కాంగ్రెస్ కార్యకర్త పార్థివ దేహానికి నివాళు లర్పించిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.22) జనసముద్రం న్యూస్



భువనగిరి మున్సిపాలిటీలోని 35 వార్డ్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గోపరాజు నర్సింగరావు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మృతి చెందారు.ఈ సంఘటన తెలుసుకున్న తెలుసుకున్న టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి లు నర్సింగరావు పార్థివదేహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రవికుమార్ మాట్లాడుతూ ఆయన మృతి తిరనిలోటని,తన జీవితాంతం చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని,వారు మన మధ్య లేకపోవడం బాధాకరమని,వారు కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు అందించిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు.వారి కుటుంబాన్ని సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు జిన్నా మల్లేష్, శివకుమార్, శ్రీనివాస్, కృష్ణ, నరసింహా, కార్యకర్తలు, నాయకులు నివాళులు అర్పించినారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం. కమీషనర్ ఏ శ్రీదేవసేన తెలిపారు.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కళాశాల విద్యా కమీషనర్ ( సీసీఈ) ఏ.శ్రీదేవసేన. మల్టీ జోన్ %×%,జాయింట్ డైరెక్టర్ (జేడీ) ప్రొఫెసర్ డీ.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, పొలిటికల్ సైన్స్,కామర్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ పోస్టుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీ.జీ)తో పాటు యుజిసి నెట్,సెట్,పీహెచ్.డి వంటి అర్హతలు గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన సూచించారు.దరఖాస్తుతో పాటు తమ బయోడేటా మరియు అర్హత, అనుభవం వంటి





అన్ని సర్టిఫికెట్ల.జిరాక్స్ కాపీల సెట్.ను విధిగా సమర్పించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రం తప్పకుండా ఈ నెల 25 వ తేదీన అనగా శుక్రవారం రోజున అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల వరకు తప్పకుండా హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఆలస్యంగా వస్తే మాత్రం వారి దరఖాస్తులను పరిశీలించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ఇతర వివరాలకు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో పని వేళల్లో కళాశాల సిబ్బందిని సంప్రదించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభ్యర్థులకు సూచించారు.

# 49 జీవో ఆగుతుంది ఆందోళన వద్దు

- **ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూలై 22

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళన కలిగిస్తున్న జీవో 49 ఆగుతుందని జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద రావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జి ఓ 49ని రద్దు చేయాలనీ వినతి పత్రము సమర్పించారు. ఈ సందర్భంగా జీవో విడుదల జిల్లాలో అనంతర పరిస్థితులపై వారు కూలంకషంగా వివరించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 49



జీవో అమలు కాకుండా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గత నెల ఉట్నూర్ లో ఆదివాసులతో సమావేశామైన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివాసుల మనోగతం, జి ఓ వచ్చిన తర్వాత ఆదివాసుల ఆవేదన, ఆందోళన గురించి ముఖ్యమంత్రి తో వివరిస్తూ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి సీతక్క తో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి 49 జి ఓ గురించి వివరాలు తెలుసుకొని ఆదివాసులకు అన్యాయం చేసే జి ఓ ని నిలిపివేయాలని నిర్ణయించారు.దీనిలో భాగంగా జీవో అమలు నిలిపి వేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం త్వరలో ఉత్తర్వులు వెలువడతాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జీవో పూర్తిగా రద్దయ్యే విధంగా చేస్తామని జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆదివాసులకు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ దండే విటల్ మాట్లాడుతూ 2022లో అప్పటి ప్రభుత్వం హయాంలో జీవో రూపొందిందని కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. కేంద్ర ఒత్తిడితో జారీచేసిన జీవోకు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సరైనది కాదన్నారు. ప్రస్తుతానికి జీవో అమలు ఆగుతుందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జీవో పూర్తిగా రద్దయ్యే విధంగా చూసే బాధ్యత తమదేనన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో జీవో రూపొందిందని, బిజెపి ఒత్తిడితో జీవో జారీ అయిందనే విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించాలన్నారు. ఆ రెండు పార్టీలను క్షేత్రస్థాయిలో ప్రశ్నించాలని సూచించారు. అప్పుడే జీవో రద్దు సులభం అవుతుందన్నారు

# దాశరథి శత జయంతి ఉత్సవాలు

జన సముద్రం న్యూస్ జూలై - 22

దాశరథి శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వం విస్మరించడం శోచనీయం అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు అన్నారు.తెలంగాణ సాధనలో అందరూ మహానుభావులు తమదైన రీతిలో పోరాటాలు చేశారు. తెలంగాణలో నిజాముల నిరంకుశ పాలనను వ్యతిరేకించిన వారు ఎందరో ఉన్నారు. తెలంగాణ జనుల గుండెల్లో నిలిచిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ, షేక్ బందగి, లాంటివారు ఎందరో వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలు త్యాగం చేశారు. ఆనాడే తెలంగాణ నా కోటి రతనాల వీణ అంటూ జైలు గోడలపై తమ కవితలను బొగ్గుతో రాసి , తమ రచనల ద్వారా ఉద్యమాలకు ఊపిరి పూసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు .వీరు మడి వరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడిన మహబూబ్బాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించారు. నేటికీ దాశరథి కృష్ణమాచార్యులు జన్మించి శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జిల్లాలోని రాష్ట్రంలోని కవులు రచయితలు సంతోషపడేలా ప్రభుత్వాలు అదేవిధంగా వారి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాల్సి ఉండగా, రాష్ట్రంలోనూ జిల్లా యంత్రాంగంలోనూ దాశరథి శతజయంతి ఉత్సవాల పట్ల ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల కవులు రచయితలు ఎంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. కాగా గత సంవత్సరం శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడుగునా నిర్వాహస్తామని మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో గత సంవత్సరం ఇదే రోజున శత జయంతి ఉత్సవాలను అట్టహాసంగా ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న అతిథులు ఎన్నో హామీలు ఇచ్చారు .కానీ ఏడాది పొడుగునా కూడా ఏ ఒక్కనాడు కూడా ఎలాంటి కార్యక్రమం చేపట్టకపోవడం కవుల ఆవేదనకు గురి చేసింది. తెలంగాణ రాష్ట్రంలో గత



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2017 ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న తెలుగు కవులను రచయితలను కళాకారులను ప్రత్యేకంగా ఆహ్వానించి గుర్తించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం నవరత్నాల పేరిట ఉన్నత శిఖరాల అధిరోహించిన కవి రత్నాలను సన్మానించడం హర్షించదగిన విషయం అయినప్పటికీ, ప్రముఖ కవి దాశరథి శతజయంతి ఉత్సవాలను నిర్వహించక పోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కవులు సాహిత్య అభిమానులు ఆవేదన చెందుతున్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

జన సముద్రం న్యూస్ జూలై 21
బ్యూరో చీఫ్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా

భద్రాచలం నియోజకవర్గ చర్ల మండలం, చిన్న మిడిసిలేరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పల్లెల అభివృద్ధి కోరకు రాష్ట్ర



ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు . ఈ కార్యక్రమాలలో పాల్గొనటానికి వచ్చిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా దుమ్ముగూడెం



మండలం చిన్న బండి రేవు గ్రామంలో, లక్ష్మీ నగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమంలో భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట్రావు, ఈ కార్యక్రమంలో అధికారులు, మండలాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ జనసముద్రం న్యూస్ జులై 22



హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. కరీంనగర్ లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలు అత్యధికంగా విజయం సాధించేలా చేపట్టిన స్ట్రాటజీ, అదేవిధంగా కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పకడ్బందీ ప్రణాళికపై ముఖ్యమంత్రి తో రాజేందర్ రావు మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా తప్పకుండా ఎగురవేస్తుందని రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి వివరించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం శాయాశక్తుల కృషి చేస్తున్నామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక దృష్టి సారించామని రాజేందర్ ముఖ్యమంత్రి కి చెప్పుకొచ్చారు..

# వివేకానంద విద్యాలయంలో బోనాల పండుగ సంబరాలు

- **ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు,విద్యార్థుల నృత్యాలు**

జనసముద్రం న్యూస్ జూలై 22 కరీంనగర్ జిల్లా,గంగాధర





గంగాధర మండల కేంద్రం లో ఉన్న వివేకానంద విద్యాలయంలో సోమవారం బోనాల విశిష్టతను తెలియజేస్తూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనం ఎత్తుకున్నారు. పిల్లలు సంప్రదాయ దుస్తులు ధరించి తమ ఇంటివద్ద నుండి బోనాలు తయారుచేసుకుని వచ్చారు. పాఠశాల విద్యార్థులు పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకలు, ఆట పాటలు ,నృత్యాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ప్రశంసించారు మరియు బోనాల పండుగ విశిష్టత గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి గారు ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో నిరుపయోగకంగా డ్రైనేజీలు

- **చినుకు పడితే చిత్తడే....గత పాలకుల నిర్లక్ష్యమేనా?**
- **కమిషన్ గారు జర దేఖో**



జనసముద్రం న్యూస్ జూలై 22 హుజురాబాద్

వివరాల్లోకి వెళితే.. హుజురాబాద్ లోని వరంగల్ రోడ్ లో వర్షం పడితే డిపో క్రాస్ నుంచి హెచ్ పి పెట్రోల్ పంపు వరకు రోడ్డు జలమయం అవుతుంది.. దీంతో హుజురాబాద్ నుండి హనుమకొండ వెళ్లే దారిలో వాహనదారులకు ట్రాఫిక్ జామై ఇబ్బందికరంగా మారుతుంది. వర్షాలు పడితే రోడ్డుపై నీరు చేరి హనుమకొండ నుండి హుజురాబాద్ వచ్చేవారికి, హుజురాబాద్ నుండి హనుమకొండ దారి వెళ్లేవారికి ఇబ్బందికరంగా మారుతుంది. గత ప్రభుత్వంలో కూడా డ్రైనేజీ వ్యవస్థ ఇలాగే ఉంటే రోడ్డుకి ఇరువైపులా మురికి కాలువలు నిండి నీరు ఎటు వెళ్లకుండా రోడ్డుపై డ్రైనేజీలోకి వెళ్లకుండా వాహనదారులను ఇబ్బందికరంగా మారింది వర్షాలు వర్షాలు పడి రోడ్డు గుంతలమై రోడ్డు కనబడకుండా గుంతల్లో వాహనదారులు పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు..



**అదే రోడ్డులో రాజకీయ నాయకులు..**

సోమవారం కురిసిన వర్షానికి వరంగల్ రోడ్డు డిపో క్రాస్ నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు వర్షపు నీరు డ్రైనేజీ లకి వెళ్లకుండా రోడ్డుమీద నే నిండుకుండలా తలపించింది అదే క్రమంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడిన సమయంలో అటువైపు వెళుతున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్, ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కున్నారు.ఇప్పటికైనా వర్షపు నీరును డ్రైనేజీలోకి వెళ్లేటట్టు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు..

# శిదిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



జన సముద్రం న్యూస్ జూలై 22 జిల్లా సంగారెడ్డి హత్నూల మండలం. క్రైమ్ రిపోర్టర్ ఖాజా పాషా

సంగారెడ్డి జిల్లా.హత్నూల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరింది ఇటు బడికి రావడానికి పిల్లలు పంపడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారు కొంచెం వర్షం పడిన క్లాసు రూమ్లలో నీళ్లు చేరడంతో. ఇటు పిల్లలు అటు బ్యాగ్.పుస్తకాలు. తడిసి ముద్ద అవుతున్నాయి పాఠశాల శిథిలావస్థకు చేరడంతో గోడలు కోలుతాయో స్లాబ్ నుంచి పెచ్చులు కింద పడతాయో అని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులు అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే ఉపాధ్యాయులు అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు

# 101 యువజన సంఘం నూతన అధ్యక్షునిగా చేరాల కిరణ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.22) జనసముద్రం న్యూస్ భూధాన్ పోచంపల్లి:-



స్థానిక 101 యువజన సంఘం నూతన అధ్యక్షునిగా చేరాల కిరణ్ కుమార్ ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. నూతన కమిటీని సోమవారం రోజున నియమించడం జరిగింది.గౌరవ అధ్యక్షునిగా వంగూరి బాలకృష్ణ,ఉపాధ్యక్షునిగా వంగూరి రాము,ప్రధాన కార్యదర్శిగా చేరాల విక్రమ్ కుమార్,కోశాధికారిగా వంగూరి శివశంకర్,సహాయ కార్యదర్శిగా వంగూరి బాల్ రాజ్,క్రీడల కార్యదర్శిగా ధనముని శివ ,సమాచార కార్యదర్శులుగా బాలమైసి నవీన్, చేరాల మహేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా వంగూరి అరుణ్ నియమితులయ్యారు. ఇదిలా ఉండగా మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా నియమితులైనారు.

# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నాము

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.23) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి బొల్లు యాదగిరి,కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కామ్రేడ్ అచ్యుతానందన్ కమ్యూనిస్ట్ ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు,అనుభవజ్ఞుడని కేరళతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్ధుడైన నాయకుడని,తాను పని ప్రారంభించిన ఆస్పిన్వాల్ కంపెనీలో కొబ్బరి కార్మికులను సంఘటితం చేయటం ద్వారా ఆయన తొలిసారిగా ట్రేడ్



యూనియన్ ఉద్యమంలో పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలబడ్డారని అన్నారు.భూస్వాములచే దారుణమైన దోపిడీకి గురవుతున్న కుట్టనాడ్‌లోని వ్యవసాయ కార్మికులతో కలిసి పని వారి హక్కుల కోసం నిలబడ్డారని,ట్రావెన్‌కోర్ దివాన్‌కు వ్యతిరేకంగా పున్నప్రా - వాయలార్ తిరుగుబాటు సమయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారని,రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగానూ,2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగానూ పనిచేశారని,ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలం అంతా శ్రామికుల,పేదల సంక్షేమం కోసమే పని చేసారని అన్నారు.ఆయన జీవితం మొత్తం కార్మికులు,కర్షకులు,వ్యవసాయ కూలీల హక్కుల కోసం,సామాజిక సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాడిన గొప్ప యోధుడని,వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తుమని తెలిపారు.

# సింగరేణిలో టెండర్ పొందిన కాంట్రాక్టర్ కాపార్తి వెంకటేష్ ఆగడాలు

- ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కష్టాలు
- 4 నెలల జీతాలు ఆలస్యంగా ఇవ్వడం
- కాంట్రాక్టర్ , సూపర్వైజర్ తో డ్యూటీ ఇబ్బందులు
- ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా కొత్త వాళ్లకు 2 , 3 లక్షల వసూలు?

**జన సముద్రం న్యూస్ : జూలై 22 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలంలో గల ఆర్జీ 3 సింగరేణిలో టెండర్ పొందిన కాంట్రాక్టర్లలో గత 18 సంవత్సరాలుగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గా చేస్తూ ఉపాధిని పొందుతున్నామని ప్రస్తుతం వాళ్లకు అదే జీవనాధారంగా మారిందని 2025 మార్చి నెలలో వచ్చిన టెండర్లలో భాగంగా సెక్యూరిటీ సేవలపై శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ కాంట్రాక్టర్ కాపార్తి వెంకటేష్ ఒక సంవత్సరానికి గాను 2025 మార్చి నెలలో టెండర్ పొందారని టెండర్ నిబంధనల ప్రకారం శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో ప్రస్తుతానికి 26 ఉద్యోగులకు 36 మంది ఉన్నారని అప్పుడు ఒక నెలలో 21 మాస్టర్లు వస్తాయని కానీ టెండర్ నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతానికి మరో ఆరుగురిని కొత్తవారిని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా తీసుకుంటున్నారని తద్వారా సెక్యూరిటీ గార్డ్స్ 15 నుంచి 18 మాస్టర్లు మాత్రమే వస్తాయని తద్వారా వారు ఆర్థికంగా నష్టపోతారని కుటుంబ పోషణ భారంగా మారుతుందని సోమవారం రోజు ఆర్జీ 3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శబిరుద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. డ్యూటీలో కాంట్రాక్టర్ సూపర్వైజర్ ఇబ్బందులు పెట్టడాన్ని ఏఎస్ఓ కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ తమ




సమస్యలను తెలిపారు. ఏఎస్ఓ సానుకూలంగా స్పందిస్తూ డ్యూటీలు సక్రమంగా చేయాలి. జీతాలు ప్రతి నెలలో 7 తేదీ లోపు పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కార్మిక నాయకుడు ముడుత శంకర్ , ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ మాట్లాడుతూ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ కాంట్రాక్టర్ వెంకటేష్ తన ఆగడాలు అంతా ఇంత కాదు సెక్యూరిటీ గార్డ్స్ ను డ్యూటీలో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. టెండర్ నిబంధన ప్రకారం 35% ఉద్యోగులు ఉండగానే పొమ్మని లేక పొగ పెడుతూ ఉద్యోగులను ఇబ్బందుల గురిచేస్తూ ఆర్థికంగా నష్టపోయేలా చేస్తూ ఉద్యోగం వదిలి వెళ్లిపోయేలాగా పరిస్థితులను కల్పిస్తున్నాడు. ఎ కొంచెం అవకాశం దొరికిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పై పెనాల్టీలు వేస్తున్నాడు. టెండర్ నిబంధనను గాలికి వదిలేసి కొత్త వాళ్లను ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ గా తీసుకుంటున్నాడు. ఇతనిపై సింగరేణి ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎలాంటి మార్పు కనిపించడం లేదని అధికారులు చెప్పిన కాపర్తి వెంకటేష్ వినడం లేదని అంతేకాకుండా తూముల రాజేష్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తికి సూపర్వైజర్ గా ఉద్యోగంలో పెట్టుకున్నాడని అసలు సూపర్వైజర్ ఉద్యోగానికి ఎక్స్ సర్వీస్ మెన్ ను ఉద్యోగంలో పెట్టాలని టెండర్ నిబంధనలకు వ్యతిరేకంగా పెట్టారని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ గోడును జన సముద్రం న్యూస్ పెద్దపల్లి జిల్లా ప్రతినిధిని సంప్రదించారు. వారు జీతాలు ఆలస్యంగా కాంట్రాక్టర్ ఇవ్వడంపై ఫోన్ కాల్ ద్వారా మాట్లాడితే ఆర్జీ 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సానుకూలంగా స్పందిస్తూ ప్రతి నెల ఏడవ తేదీ లోపు వచ్చేలాగా చేస్తామని తెలిపారు.



### కాసుల కల్పవృక్షంగా టెండరా? ధనార్జనే ధ్యేయంగా కాంట్రాక్టర్ సూపర్వైజర్?

శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ డ్యూటీలలో ఏ చిన్న పొరపాటు జరిగిన ఏ అవకాశం దొరికిన కొత్త వాళ్లను నియమించేలాగా అధికారులతో పావులు కదుపుతూ కొత్త వాళ్ళ దగ్గర నుండి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఆరోపణలు చేశారు. ఇకముందు అయినా టెండర్ నిబంధనలు ప్రకారం మ్యాన్ పవర్ ఉంచాలని ప్రతి నెల 7 వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వకుండా ఉన్నవారితోనే డ్యూటీలు చేయించాలని మ్యూచువల్ డ్యూటీ లకు అవకాశం ఇవ్వాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నాయకులు ముడుత శంకర్ , గుత్తికొండ రాజేందర్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఎన్. సారయ్య , కె. శ్రీనివాస్,జె.తిరుపతి, పి .శ్రీనివాస్, ఎస్ .రవి, పి సారయ్య, కె. మల్లేశం, ఏం. తిరుపతి, ఆర్.సతీష్, జి.సతీష్, బి.రవి, పి.కుమారస్వామి, కె.కుమార్, టి.రాజేశం, జి.శ్రీనివాస్, పి.శ్యాంసుందర్ ,ఎస్.లక్ష్మణ్, ఎం.స్వరణ్, బి.విజయ్ , డి.కుమార్, కె.అవినాష్ , ఎం.చంద్రమౌ, డి.రాజమౌళి, బి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, కె.సాయి వినయ్, ఎన్.సాయి కృష్ణ, ఎం శ్రీనివాస్, బి.స్వర్ణ కుమార్, టి.రమేష్, ఈ.సురేష్, బి.మధుకర్, ఐ.సురేష్, కె.కార్తీక్, జి.సాగర్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**జూలై 21(జనసముద్రంన్యూస్ చింతపల్లి )**
చింతపల్లి మండలంలోని బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కదారి చంద్రయ్య, వయసు 55 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం మరియు గొర్రెల కాపరిగా జీవిస్తున్నాడు. తనకు స్వంతంగా ఉన్న పొలంలో గొర్రెల మందతో ఉండే ఆయన, నిన్న రాత్రి భోజనం చేసిన అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం 06:00 గంటల సమయంలో మృతుని కుమారుడు కదారి నరేందర్ పొలం వద్దకు వెళ్లి చూడగా కదారి చంద్రయ్య వేప చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతి చెందాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య కదారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కుర్మపల్లి గ్రామానికి చెందిన వారాల రామచంద్రయ్య, వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, మరియు వారాల రామేశ్వరమ్మ అనే వ్యక్తులు గత కొంత కాలంగా మృతుడిని మానసికంగా వేధిస్తూ, నేరపూరిత కేసులతో బెదిరిస్తూ జైలుకు పంపిస్తామని పలుమార్లు హెచ్చరిస్తూ వచ్చారని దాంతో మృతుడు జీవితంపై విరక్తి చెంది బతకలేని పరిస్థితికి వచ్చి,



మానసిక ఒత్తిడికి లోనై మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు చింతపల్లి ఎస్సై ఎం రామ్మూర్తి తెలియజేశారు

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.22) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ మరియు,మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల



రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,జాయింట్ కలెక్టర్,ఆర్డీవో, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,గడ్డం,బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మయ్య,స్థానిక మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బండారి ఆగమయ్య గౌడ్,సోమ ముత్యాలు యాదవ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,బీబీనగర్ మండలం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిగురుమామిడి జన సముద్రం న్యూస్ జులై 21,**
ఈరోజు కోహెడ మార్కెట్ వైస్ చైర్మన్ గారి కూతురి సారీ ఫంక్షన్ లో పాల్గొన్న చిగురు మామిడిమండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ మండల ఉపాధ్యక్షులు కాకూర్ నరేందర్ సింగ్ నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఈనుగాల శ్రీనివాస్ రెడ్డి నవాబుపేట తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ మండల కాంగ్రెస్ నాయకులు ఠాగూర్ దిలీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణరావు పేట గ్రామంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు .

**జన సముద్రం న్యూస్ జూలై 21 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం**



దుమ్ముగూడెం మండలం,నారాయణరావు పేట గ్రామంలో ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ గ్రామ ప్రజలతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా అని స్వయంగా అడిగి తెలు కున్నారు. అలానే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.23) జనసముద్రం న్యూస్**
భువనగిరి ఏఆర్ గార్డెన్స్ లో భువనగిరి పట్టణం మరియు మండలానికి చెందిన లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,టీపీసీసీ డెలికేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,స్థానిక మాజీ కౌన్సిలర్లు, మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వలిశెట్టి పద్మశ్రీ మృతి బాధాకరం.బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు.దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జన సముద్రం న్యూస్ జూలై 22 నల్గొండ జిల్లా. దేవరకొండ**



రంగారెడ్డి జిల్లా వైద్య శాఖలో పిహెచ్ ఎస్ గా పని చేస్తున్న వలిశెట్టి పద్మశ్రీ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బడంగ్పేట్ లో పద్మశ్రీ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

- మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.23) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**



వరంగల్ రహదారిలో మార్గంలో ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణం అంశంపై జాతీయ రహదారుల రీజనల్ డైరెక్టర్ ని కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన ప్రాంతంలో రహదారి గుండా అనునిత్యం కళాశాలలు పాటు యాదాద్రి దైవదర్శనం కొరకు వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉన్న క్రమంలో అనేక ప్రమాదాలకు ఆవాసంగా మారిందని ఈ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కొరకు టెండర్ ప్రక్రియలో గణనీయమైన ఆలస్యం జరుగుతుందని,లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఈ అండర్ పాస్ ను త్వరితగతిన పూర్తి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

- తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ద్వితీయ మహాసభలో
- వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

హుజూర్ నగర్ జూలై :21 జనసముద్రం): వర్కింగ్ జర్నలిస్టులందరూ సంఘటితంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ బాగ్లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ద్వితీయ మహాసభలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసి ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తీసుకువెళ్లడమే కాకుండా తమ గురించి తమ కుటుంబం గురించి ఆలోచించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల హక్కులు సాధించుకోనేందుకు అందరూ కృషి చేయాలని యూనియన్లకు అసోసియేషన్లకు అతీతంగా కృషి చేయాలని అన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇవ్వాలి లేదా




ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అన్ని ఆసుపత్రిలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. అంతేకాకుంకేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి జర్నలిస్టుకు కుటుంబానికి ఏడాదికి నాలుగు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ప్రతిరోజు ఒక లీటర్ పెట్రోల్ ఇవ్వాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వార్తల సేకరణ అందిస్తున్న జర్నలిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారం అందే విధంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రులకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. మాట్లాడిన అనంతరం అసోసియేషన్ తరపున రెండు లక్షల బీమా పథకానికి సంబంధించిన బాండును రిలీజ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోట్టే నాగరాజు యాదవ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహులు రాష్ట్ర న్యాయ సలహాదారులు రామకృష్ణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ దేవరం రామకృష్ణారెడ్డి, హుజూర్నగర్ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు అల్వాల రవికుమార్, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు చిలక సైదులు, నియోజకవర్గ కోశాధికారి మాలోత్ శంకర్ నాయక్ మరియు సూర్యాపేట మెదక్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ చేపూరి సాయిబాబు కొండ శ్రీనివాస్ రాకేష్ కుమార్ లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ నియోజకవర్గాల అధ్యక్షులు కార్యదర్శులు మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



జనసముద్రం న్యూస్ జూలై 21: డిండి :- నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పులి నారయ్య మరియు మాజీ 8వ వార్డ్ సభ్యులు ఎరదేశీ వెంకటయ్య తదితరులు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మి-తిరుపతి ఆధ్వర్యంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం,రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకార్సితులై పార్టీలో చేరుతున్నారన్నారు.పార్టీలో చేరిన వారిలో మునగపాటి శ్రీనివాస్, మునగపాటి చెన్నయ్య,పాతుకుల సలేశ్వరం,మాడ్గుల మల్లేష్,జింకల రాములు, బత్తుల రాములు,ఏరదేశీ లింగయ్య,కేతావత్ గోపాల్,పులిజాల నిరంజన్,ఎరదేశీ లింగయ్య, ఎరదేశీ సంతోష్,పులి శ్రీనయ్య,మరియు యువ నాయకులు పులి మహేష్ తదితరులు ఉన్నారు.

## బెట్టింగ్ ఓ యువత కథ షార్ట్ ఫిలిం యూనిట్ సభ్యుల సక్సెస్ సంబరాలు.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ ) జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణము లోకల్ టాలెంట్ మెట్ పల్లి బ్యానర్ పై నిర్మించిన బెట్టింగ్ ఒక యువత కథ షార్ట్ ఫిలిం యూట్యూబ్లో ప్రజాదరణ పొందుతున్న శుభసందర్భంగా బెట్టింగ్ షార్ట్ ఫిలింలో నటించిన వారితో కేక్ కట్ చేసి సక్సెస్ సంబరాలు జరుపుకున్నారు సందర్భంగా దర్శకుడు శివ చౌదరి మాట్లాడుతూ బెట్టింగ్ ఓ యువత కథ యూట్యూబ్ లో విడుదల చేసిన వెంటనే అత్యధిక ప్రజాదరణ పొందుతుందని అన్నారు ఓ సందేశాత్మక చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని తెలియజేశారు చిత్రంలో నటించిన మరియు తోడ్పాటు అందించిన వారితో కేక్ కట్ చేసి సక్సెస్ సంబరాలు జరుపుకున్నామని తెలిపారు, కార్యక్రమంలో ఎల్లా వెంకటేష్ దాసరి విక్కీ రాము రవీందర్ అబ్దుల్ వహీద్ జాఫర్ వెంకటేష్ నన్నప్ రాజ్ రవిరాజ్ దర్శకులు శివా చౌదరి తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- రేషన్ కార్డు అంటే ఆహార భద్రత
- 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు
- అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 22: రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్య పరిష్కరించాలని డిప్యూటీ సీఎం కు వినతి



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 22: రోడ్డు సమస్య పరిష్కరించాలని ముష్టికుంట్ల చెరువు బజారు కాలనీ వాసులు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు సోమవారం కోరారు. బోనకల్ లో పర్యటన లో భాగంగా ముష్టికుంట్లకు విచ్చేసిన భట్టికి పలు సమస్యలు వెల్లడించారు. వర్షం పడితే వరద నీరు కాలనీ లోకి చేరుతుందని, నడవలేని పరిస్థితి ఏర్పడిదని వాపోయారు. కాలనీ వాసుల సమస్య లను పరిష్కరిస్తానని భట్టి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండగ నవీన్, బోయినపల్లి బిక్షాలు, మునెమ్మ, ఉదండుభీ, మనీ, బిచ్చాలు, రామకృష్ణ, లక్ష్మి, త్రివేణి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 22) తాండూర్ పట్టణంలో "శ్రీ కాళికా దేవి బోనాల జాతర" సందర్భంగా ఎమ్మెల్యే గారు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తాండూరు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్న ఎమ్మెల్యే బీఎంఆర్ గారు..

## నారా చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం

- టీడీపీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి....



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, స్వర్ణాంధ్రప్రదేశ్ కార్య సాధకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం సాధ్యపడుతున్నదని తెలుగుదేశం పార్టీ వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రక్రియలో భాగంగా వింజమూరు మండల కేంద్రంలోని సూరం బజార్,వెలమ బజార్,కాపు వీధి తదితర ప్రాంతాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సోమవారం నాడు టీడీపీ నేతలు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం పరుగులు పెడుతున్నదన్నారు.కూటమి పెద్దలు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను విజయవంతంగా అమలు పరుస్తున్నారన్నారు.గత ప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ కూటమి సర్కార్ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుండటం గొప్ప విషయమన్నారు.ఇందులో భాగంగా సామాజిక పెన్షన్లు నగదు పెంపు,మహిళలకు ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ,ఒక ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారందరికి కూడా తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి వారి తల్లుల ఖాతాలలో నేరుగా రూ.13 వేలు జమ చేయడం జరిగిందన్నారు.అలాగే త్వరలో రైతులకు భరోసా నిధులు విడుదలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు.ముఖ్యంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి బృహత్తర కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ సంసిద్ధంగా ఉందన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజానేత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషితో మెట్ట ప్రాంతం అభివృద్ధి దిశగా పయనిస్తున్నదని గూడా నరసారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కో కన్వీనర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాసులు నాయుడు,టౌన్ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి,సీనియర్ నేతలు చేబ్రోలు వసంతరావు, చల్లా శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మల్యాద్రి,కొండపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ బాషా,షేక్ బాదుల్లా,మాచర్ల శ్రీను, జనాపురం కృష్ణ,బాసిం ఎరుకల నాయుడు,దుద్దుగుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి.

- జయంత్ రెడ్డి.



మండలంలోని నాయకులు, ప్రభుత్వ అధికారులు ప్రతి ఒక్కరూ మండలంలోని గ్రామాలలో అభివృద్ధికి పాటుపడాలని దుత్తలూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చేజర్ల జయంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన అధ్యక్షతన దుత్తలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ వంతు బాధ్యతగా అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఇందులో భాగంగా గ్రామాలలోని సమస్యలపై సర్పంచులను అడిగి వివరాలను తెలుసుకొని స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆయన తెలియాజేశారు. రానున్న వర్షాకాలంలో గ్రామాలలోని పారిశుధ్యం మెరుగుపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సంబంధిత శాఖల అధికారులకు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామాలలో ఎటువంటి సమస్యలున్న తక్షణమే గ్రామాల్లోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకునేందుకు తమ వంతు కృషి కూడా చేయాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామాలలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికలు, మరియు భవిష్యత్తు కార్యాచరణ పై తయారుచేసిన నివేదికను చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి ఎంపీడీవో హనుమంతరావు, తహశీల్దార్ వై నాగరాజు మండల కోఆప్షన్ సభ్యులు మౌలాలి మండల ఉపాధ్యక్షురాలు మీసాల రమాదేవి మరియు ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేద తల్లిదండ్రుల ఆశలకు అండగా మంత్రి కార్యాలయం

- ప్రవేశం నుండి పుస్తకాల వరకూ - విద్యా మార్గం సులభతరం చేసిన బీజేపీ
- విన్నవించగానే స్పందన - 28 మంది బాలికలకు కేజీబీవీ ప్రవేశం కల్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.
- పదో తరగతి తర్వాత ఇంటర్ కూడా మేమే చూసుకుంటాం - హరీష్ బాబు స్పష్టం.





**ధర్మవరం,జనసముద్రం న్యూస్, జూలై 22:**
ధర్మవరంనియోజకవర్గంలోని పలు పేద కుటుంబాల తల్లిదండ్రులు ఇటీవల ధర్మవరం లోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రిసత్యకుమార్‌యాదవ్‌కార్యాలయాన్నిసంప్రదించి,తమకుమార్తెలకుధర్మవరంనియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) ప్రవేశం కల్పించాలని విన్నవించారు.
విషయాన్ని మంత్రి కార్యాలయ సిబ్బంది మంత్రి కి తెలియజేయగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి 28 మంది బాలికలకు ప్రవేశం కల్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.
ఆ ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది కేజీబీవీ పాఠశాల అధికారులతో సంప్రదించి సకాలంలో పిల్లలకు ప్రవేశం కల్పించారు.ఈ సందర్భంగా సోమవారం మంత్రి తరపున, ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు,మంత్రి శుభాకాంక్షలతో కూడినవ్యక్తిగతలేఖలనుతల్లిదండ్రులకుఅందించారు.
మంత్రిగారిలేఖలోఇటీవలికాలంలోమీరు ధర్మవరంలోని నా కార్యాలయానికి వచ్చి, మీ కుమార్తెకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రవేశం కల్పించాలని చేసిన విన్నపం నా దృష్టికి వచ్చింది. మీ కోరిక మేరకు నా కార్యాలయం సిబ్బంది, సంబంధిత అధికారులతో మాట్లాడి, పాఠశాలలో ప్రవేశం మంజూరు చేయించారు.
ఈ అవకాశం మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతుందని,నాణ్యమైనవిద్య, సమగ్రమైన అభివృద్ధి, సురక్షిత వాతావరణం ఈ పాఠశాలలో ఆమెకులభిస్తాయనినేనువిశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికి అవసరమైన పుస్తకాలు కూడా పంపిణీ చేయబడ్డాయి.హరీష్ బాబు మాట్లాడుతూ ఈ విద్య అవకాశాన్ని బాగా వినియోగించుకొని, పదోతరగతిలోమంచిమార్కులతో ఉత్తీర్ణులైతే,వారి ఇంటర్మీడియట్ చదువు బాధ్యతను కూడా మేమే తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలోపట్టణఅధ్యక్షులుచంద్ర, బత్తలపల్లిమండలఅధ్యక్షులుభాస్కర్,ధర్మవరం మార్కెట్‌యార్డ్‌డైరెక్టర్‌కొంకనాగార్జున,పోతుకుంటరాజు,గంగాధర్‌తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.
- ప్రజలు గుమికూడే ప్రాంతాల్లో ప్రజలకు అవసరమయ్యే మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి:జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్ జూలై 22 :**
తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ,రామ సుబ్బయ్య, ఆర్డీవోసువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రజలు గుమికూడే ప్రాంతాల్లో ప్రజలకు అవసరమయ్యే తాగునీరు, టాయిలెట్స్ తదితర సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఎటువంటి సౌకర్యాలను కల్పించారో వాటి వివరాలు ప్రజలకు తెలిసేవిధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి,
అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పని సరిగా పరిష్కరించాలన్నారు.పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడుసంతృప్తిచెందేలాఅర్జీలనుపరిష్కరించాలన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం,రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.
**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..**
(1)బుక్కపట్నం మండలం గనికవేరిపల్లి గ్రామానికి చెందిన ఎమ్ శోభ వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించాలని కోరి యున్నారు.
(2)ముదిగుబ్బ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన మేడా సరోజమ్మ తన అధీనంలో ఉన్న భూమిని తన పేరున ఆన్లైన్ నమోదు చేసి ఈ-పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని అభ్యర్థించారు.
(3)హిందూపురం,కరువనపురం కు చెందిన కె. కార్తీక్ కుమార్ రెడ్డి పరిగి రోడ్డు నందు బాలాజీ ట్రేడర్స్ సిమెంటు అంగడి ఉంది.ప్రతి దినం 10 నుండి 20 లారీల దాకా సిమెంట్ బస్తాలు లోడింగ్,అన్ లోడింగ్ చేస్తుంటారు. లోడింగ్, అన్ లోడింగ్ లో సిమెంట్ ఇళ్లలోకి వచ్చి అనేక రోగాలకు గురియైతున్నామని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలోపుట్టపర్తి101,పెనుకొండ-70, ధర్మవరం-54 మరియు కదిరి-35 వినతులు మొత్తం260అర్జీలుస్వీకరించడంజరిగిందనితెలిపారు.
ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలపల్లి అడవుల్లో 9మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

- 16ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తున్న రెండు కార్లు స్వాధీనం



**అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్**
**జులై 21 జనసముద్రం న్యూస్**
అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని బాలపల్లి ఫారెస్ట్ రేంజ్ లో 9మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 16 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ ఐ కె. కృపానందకు చెందిన ఏఆర్ ఎస్ఐ ఎన్. బాల చెన్నయ్య టీమ్ స్థానిక ఎఫ్బీఓ సుబ్బలక్ష్మి కలసి దేశెట్టిపల్లి ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేస్తూ బాలపల్లి అటవీప్రాంతం చేరుకున్నారు.
అక్కడకొందరువ్యక్తులు రెండు కార్లతో కనిపించారు. వారిని టాస్క్ ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టగా వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు 9మందిని పట్టుకోగలిగారు. వారిని నంద్యాల, అన్నమయ్య జిల్లాలు, కర్నాటక కు చెందినవారిగా గుర్తించారు.
వాహనంలో లోడ్ చేసిన 16ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా వారిని డీఎస్పీలువీ. శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ లు విచారించారు. ఎస్ఐరఫీకేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ మైనింగ్ పై జిల్లా, మండల స్థాయిల్లో టాస్క్ ఫోర్స్ : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**జనసముద్రం న్యూస్‌పల్నాడు జిల్లా ప్రతినిధి,జులై 22.**
జిల్లా అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయనున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.
జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, సీటీఓ, మైన్స్ ఏడీ, అదనపు ఎస్పీ, డీఎస్పీ లతో కూడిన కమిటీ జిల్లా స్థాయిలోమైనింగ్‌కార్యకలాపాలనుపర్యవేక్షిస్తుందన్నారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ లో ఎమ్మార్వో, ఎస్సై, రవాణా శాఖ, వాణిజ్య పన్నులు/జీఎస్టీ శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.
సోమవారం ఉద్యమ స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పలు అంశాలపైజిల్లాఅధికారులకుఆదేశాలు జారీ చేశారు.
ఖరీఫ్ సీజన్ లో పత్తి, మిర్చికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విత్తనాలు, ఎరువుల ధరలురైతులకుఅందుబాటులోఉండేలాచూడాలన్నారు. ప్రైవేటు డీలర్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు.
పీ4 గ్రామ సభలలో నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా పాల్గొని బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల వివరాలను ధృవీకరించాలన్నారు.
దీపం పథకం నగదు బ్యాంకు ఖాతాల్లో జమకాని వారి సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నారు. రేషన్ షాపుల పనితీరును మెరుగుపరచాలన్నారు.

# రెగ్యులర్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అక్కి లక్ష్మీదేవి

**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, జూలై 22:**
రెగ్యులర్‌ఒంటిమిట్ట మండలాధ్యక్షురాలుగా అక్కి లక్ష్మీదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు మూడు నెలల పాటు సెలవులో అక్కి లక్ష్మీదేవి వెళ్లడంతో ఆమె స్థానంలో ఉపమ్మండరాధిక్షరాలు ఉన్న నల్ల గొండు లక్ష్మీదేవి ఇన్చార్జి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు మూడు నెలల సెలవు అనంతరం అక్కి లక్ష్మీదేవితిరిగిబాధ్యతలుచేపట్టారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవోసుజాతఈవోపీఆర్ డి ప్రసాద్ పాల్గొన్నారు





# కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీ లో చేరిన10 కుటుంబాలు

**కదిరి,జనసముద్రం న్యూస్,జూలై 22:-**
కదిరి పట్టణం ఎమ్మెల్యే కార్యాలయం నందు సోమవారం గాండ్లపెంట మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కటారుపల్లి పంచాయతీ సాదులవాండ్లపల్లి పంచాయతీ కి చెందిన 10 వైసీపీ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన వారు గోపన్న,నాగరాజు,బి.శంకర్ నాయక్,పి.సూర్య నారాయణ,బి.చలపతినాయుడు,శ్రీరాములు,ఎం.బయప్ప ,శైలజ కుమారి,కె. చలపతి తదితరులను టీడీపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సి.కొండయ్య, వెంకట రమణ రెడ్డి,ఎంపీపీ సోముశేఖర్ రెడ్డి,కేశవ్ రెడ్డి,దాసి రెడ్డి,గోపాల్ నాయక్,గోపాల్,శీన నాయక్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# మాజీ టిడిపి నాయకులు వరదప్ప మృతి



- నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**నల్లమాడ,జనసముద్రం న్యూస్,జూలై 22:-**
నల్లమాడ మండలం కొండ్రవారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వరదప్ప 63 సంవత్సరాలు..మృతి చెందిన వరదప్పకు ఇద్దరు కుమార్తెలు, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.
ఇటీవలనే మృతి చెందిన టిడిపి కార్యకర్త వేమయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.వారి కుటుంబాలను పరామర్శించిమీకుఅన్నివిధాలుగాసహాయంగాఉంటామని పార్టీ మీకు అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.
ఈకార్యక్రమంలోమైలే శంకర,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, నల్లమాడ సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్,కోట్లో మంజూ రెడ్డి,ఎం రామచంద్ర, కొడవండ్ల గంగులప్ప,ఎన్‌రంగలు,అరవింద్‌బాబు,కేనరసింహులు,ఎన్ గంగులప్ప,పాపారాయుడు, అశోక్ నాయుడు,జౌలి కె శంకర,ఎం నరసింహులు,శ్రీనివాస్ నాయుడు,అభి,డి బాలిరెడ్డి,తెలుగుదేశంనాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆసరా పి 4, బంగారు కుటుంబం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 22:**
నరవకాటిపల్లి గ్రామ సచివాలయం లో పి. 4.బంగారు కుటుంబం గురించి అవగాహనసదస్సు సోమవారం సచివాలయంసెక్రటరీచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. సెక్రటరీ చంద్ర మాట్లాడుతూ ఇల్లు, భూమి, ఎలాంటి ఆర్థిక ఆధారం లేని కుటుంబాలను వ్యాపారావేత్తలు, విద్యావంతులు,దత్తతతీసుకొనిఅవసరమైనసహాయసహకారలు అందించాలని కోరారు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపి.4.బంగారుకుటుంబం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబాలను ఆర్థిక స్థోమత ఉన్నవారు,
వ్యాపార వేత్తలు, విద్యావంతులు ముందుకు వచ్చి దత్తత తీసుకొని వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అందించి, అందరితో సమానంగా ఉండాలని దీనివల్ల పేదరికం లేని రాష్ట్రంగా చేయాలనీ ముఖ్యమంత్రి ఆశయమని తెలిపారు. ఆర్థిక స్టొమత ఉన్నవారు, వ్యాపారావేత్తలు, విద్యావంతులు ముందుకువచ్చి ముఖ్యమంత్రి ఆశయం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దత్తత తీసుకున్న వారికీ ప్రభుత్వం తరుపున సన్మానిచడం, వారికీ సహకారం అందిచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ, వెంకటసుబ్బారెడ్డి, సెక్రటరీ చంద్ర, ఉపాధిహామి ఫిల్డ్ అసిస్టెంట్ ఓబులపతి, తెలుగుదేశం పార్టీనాయకులురాజారెడ్డి,యం.పెద్దసుబ్బయ్య,బి.నాగరాజు,సచివాలయంసిబ్బంది,గ్రామప్రజలుపాల్గొన్నారు.




# రాష్ట్రంలోని ఐదు జిల్లాల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న బైక్ దొంగలను గుడివాడ పోలీసులు అరెస్టు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.22.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు జిల్లాల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న బైక్ దొంగలను కృష్ణాజిల్లా గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న బైక్ లు, పోలీసులు మీడియా ముందు ప్రదర్శించగ, గుడివాడ డిఎస్పి ధీరజ్ వినిల్ వివరాలు వెల్లడించారు.ఐదు జిల్లాల్లోని 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు తెలిపారు.దొంగల్లో ఒకరు ఆటో డ్రైవర్ కాగా, మరొకరు టాపిక్ పని చేస్తున్నారన్నారు.వారి వద్ద ఆరు లక్షల, 50వేల విలువచేసే 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి ధీరజ్ వినీల్ చెప్పారు. పార్కింగ్ ప్రాంతాలు మరియు, రద్దీ ప్రదేశాల్లో రెక్కి నిర్వహించి వీళ్ళు దొంగతనాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. నిందితులను కోర్టులో హాజర పరుస్తామని ఆయన అన్నారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వన్టౌన్ సి.ఐ కే.శ్రీనివాస్, ఎస్సై గౌతమ్ కుమార్, కానిస్టేబుళ్లు సురేంద్రబాబు, వేణుగోపాల్, మురళీకృష్ణ, సత్యనారాయణలను అభినందించిన డిఎస్పి ధీరజ్ వినీల్ వారికి రివార్డులు అందించారు.

# రాజకీయ కక్షతోనే ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 21 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో వైసీపీ నాయకులు మాట్లాడుతూ
రైల్వే కోడూరు ప్రజా సంక్షేమం కొరకు అను నిత్యం పని చేసే ప్రజా నాయకులు పి . మిధున్ రెడ్డి అక్రమ అరెస్ట్ కు వైకాపా గల్ఫ్ కువైట్ కమిటీ సభ్యులు ఖండించారు.. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, గల్ఫ్ అడ్వైసర్ నాయని మహేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ మిధున్ రెడ్డి అక్రమ అరెస్ట్ రాక్షస పాలనకు నిదర్శనమని భారత దేశంలో ఉన్న అన్నిరాష్ట్రాలలో డా: బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మా నాయకులను అక్రమ అరెస్ట్ చేస్తే కార్యకర్తలు భయపడి పోతారని తెలుగుదేశం నాయకులు అపోహాలో ఉన్నట్లు ఉంది రెట్టింపు ఉత్సహంతో పని చేస్తారని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్ట్ లను ఆపకపోతే 2029 లో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం నామ రూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు.కువైట్ కో కన్వీనర్ మన్నూర్ చంద్రశేఖర్ రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు పి . సురేష్ కుమార్ రెడ్డి, వి.పి. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మిధున్ రెడ్డి గారు 2014 నుంచి 2019 వరకు దురదృష్టం కొద్దీ మరణించిన వారికి ఆరోగ్యం బాగాలేక నడవలేక ఇండియా వచ్చే వారికి ఉచితం అంబులెన్స్ ఏర్పాటు చేసిన మంచి మనసున్న నాయకుడిని అక్రమ అరెస్ట్ చేయడం దారుణం గల్ఫ్ లో ఉన్న ప్రవాసాంధ్రులు అందరూ ఖండిస్తున్నాం. ఈ సమావేశంలో కువైట్ NRI లు గాడి గోపాల్ రెడ్డి, వి.సి. సిద్ధారెడ్డి, నాగ జయకుమార్ రెడ్డి,డా: సుమాంత్ కుమార్ రెడ్డి, షేక్. అజీమ్ పాల్గొన్నారు .

## చింతలపూడి శాసన సభ్యులు, సొంగా రోషన్ కుమార్ , ఆఫీస్ నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది,



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 22

అయ్యప రాజుగూడెం, గ్రామ నీటి సంఘం అధ్యక్షులు, గౌరవ నీయులు, సుసాని సాంబశివరావు , కుమారుడు,, చందూ,సి,మ్,ర,ఫ్చెక్,ను,మన శాసనసభ్యులు,సతీమణి, విజయ,చేతులుమీదుగా,అందుకోవడం,జరిగింది,కార్యక్రమం లో, జనసేన నాయకులు, చిదరాల, మధుబాబు, సుసాని సాంబశివరావు , ఖండవల్లి, దావీదు నందిగం వెంకట సుబ్బారావు,, పాల్గొన్నారు,

## బాధితులకు సత్వర న్యాయం అందించండి.

## పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు



రాయచోటి, జనసముద్రం న్యూస్ జులై 22:

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని సత్వరం న్యాయం చేస్తామన్నారు.

**దివ్యాంగుడి వద్దకు ఎస్పీ**

పెద్దమండెం మండలం కలిచర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీమలచెరువు గంగాధర్ నడవలేని పరిస్థితిలో తన సమస్యను చెప్పుకునేందుకు జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ అతని వద్దకే వెళ్లి సమస్య విన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో అతని సమస్యను పరిష్కరించాలని, ములకలచెరువు సిఐ ని ఆదేశించారు.

## ప్రజలు ఇచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు

## స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి





చిన్నమండెం జనసముద్రం న్యూస్ జూలై 22

సోమవారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామంబోరెడ్డిగారిపల్లిలోప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

## రైతుల సంక్షేమం కోసం పీఎం ప్రణామ్ స్కీమ్

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, జనసముద్రం న్యూస్ జులై 22:

రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ప్రణామ్ స్కీమ్ ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజీఆర్ఎస్ హాలులో పచ్చిరొట్ట జీవన ఎరువుల గోడపత్రికను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా వ్యవసాయ అధికారి జి. శివ నారాయణలు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం ప్రణామ్ స్కీమ్ ద్వారా బయో ఎరువులు, సేంద్రీయ ఎరువులతో కలిపి ఎరువుల సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

పి యం పి ఆర్ బి పథకం ద్వారా కృత్రిమ మరియు రసాయన ఎరువులను వినియోగాన్ని తగ్గించి సేంద్రియ మరియు జీవన ఎరువులు వాడకాన్ని పెంచడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. తద్వారా ఆరోగ్యమైన నేలతో పాటు సారం మరియు పోషకాల లభ్యత పెరిగి నాణ్యమైన పంట దిగబడి వస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఎరువులకు అయ్యే ఖర్చు 25% కూడా తగ్గించుకోవచ్చన్నారు. వర్షానికి ముందే పచ్చి రొట్ట పొడి విత్తనాలు చల్లుకోవడం వల్ల వర్షం పడిన తర్వాత పంట మొలకెత్తడంతో పాటు నేల సారం పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. నత్రజని సంబంధిత జీవన ఎరువు రైజోబియం, అజటోబ్యాక్టర్ అజోస్పైరిల్లం మరియు భాస్వరం సంబంధిత జీవన ఎరువు ఫాస్పరస్ సాల్యూబులైజింగ్ బ్యాక్టీరియా( పి ఎస్ బి ) మరియు పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా( కె ఆర్ బి ) వాడటం వలన మొక్కకి పోషకాల లభ్యత పెరుగుతుందని కలెక్టర్ సూచించారు.

## టీడీపీ కార్యకర్త భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం,జూలై 22:

వెల్దుర్తి మండలం లోని కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త పంగ వెంకటేశ్వర్లు యాదవ్(55) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. కార్యకర్త మరణించిన విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, హనిమిరెడ్డి, జూలకంటి చిరంజీవిరెడ్డి టీడీపీ పార్టీ కి వెంకటేశ్వర్లు యాదవ్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## టీడీపీ మహిళా నాయకురాలు దుర్గ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్



జనసముద్రంన్యూస్, జూలై 22,

మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ మహిళా సైనికురాలు దుర్గ కి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తరపు నుండి ఒక అన్నయ్య గా టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ సోమవారం ఆమె కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కండ్లకుంటలో పర్యటించిన ఎమ్మెల్యే జూలకంటి.

- మోడల్ స్కూల్ వసతులపై ఆరా!
- వసతి గృహం ప్రాధాన్యతపై సంప్రదింపులు!

జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 22.

వెల్దుర్తి మండలం, కండ్లకుంట గ్రామంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం పర్యటించారు. స్థానికంగా ఉన్న మోడల్ స్కూల్ ను సందర్శించారు.అనంతరంఅక్కడున్నమౌళికవసతులు ,విద్యాబోధనలకు సంబంధించిన తదితర అంశాలను స్కూల్ వైస్ ప్రిన్సిపల్ పాండురంగారావు అడిగి తెలుసుకున్నారు.

స్కూల్ ప్రాంగణం, తరగతి గదులను కలయతిరిగి పరిశీలించారు.తాగునీరు, విద్యుత్ కు సంబంధించిన ఇబ్బందులపై ఆరా తీశారు. వసతి గృహం ఏర్పాటుకు కావాల్సిన వసతులు, నిధులు గురించి ఏపీ మోడల్ స్కూల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవానందరెడ్డితో మాట్లాడి.సాధ్యమైనంతత్వరలో నిధులు కేటాయించి. వసతి గృహానికి తాగునీరు, విద్యుత్, ప్రహరిగోడ, సోలార్ ఫెన్సింగ్ వంటివి నిర్మించాలని ఆయనను ఎమ్మెల్యే కోరారు.

**ఐదేళ్లుగా విద్యార్థుల అవస్థలు..!**

2019 నుంచి అప్పటి వైసీపీ ప్రభుత్వానికి మోడల్ స్కూల్లో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు వినతులు సమర్పిస్తున్నా..

నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారించింది. వెల్దుర్తి మండలంలో కీలకంగా ఉన్న ఈ ప్రభుత్వరంగ విద్యా సంస్థకు దాదాపు మండలంలో అన్నీ గ్రామాల నుంచి విద్యార్థులు విద్యనభ్యసించేందు కు సుముఖత వ్యక్తం చేస్తుంటారు. ప్రతి ఏటా 700 మంది విద్యార్థులకు తగ్గకుండా నిండుగా ఉండే ఈ పాఠశాలలో వసతి గృహం అందుబాటు లో లేక 450 మందికి పడిపోయింది.మండలంలో ప్రస్తుతానికి గుండ్లపాడు, గొట్టిపాళ్ల, కేపీగూడెం,గంగలకుంట,మండాది

గ్రామాల నుంచి విద్యార్థులు డైలీ సర్వీసు చేస్తున్నారు. అదే హాస్టల్ వసతి కల్పిస్తే.., విద్యార్థుల శాతం ఘనీయంగా పెరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. పాఠశాలలో వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ మాచర్ల ఎమ్మెల్యేబ్రహ్మానందరెడ్డికివిన్నవించగా..సానుకూలంగా స్పందించిన ఆయన సాధ్యమైన త్వరగా ఏర్పాటుకు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.



వసతి గృహానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యేకృతనిశ్చయంతోఉన్నట్లుతెలుస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం మోడల్ స్కూల్ ను స్వయంగా సందర్శించి, వసతి గృహం యొక్క ప్రాధాన్యతను ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవానందరెడ్డికి వివరించి, నిధులు కేటాయించాల్సిందిగా ఎమ్మెల్యే జూలకంటి విజ్ఞప్తి చేశారు.

## ప్రశ్నిస్తే కేసా? విమర్శిస్తే అరెస్టా..?

- **బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ప్రభుత్వ వైపల్యాలపై మాట్లాడినందుకే మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి పై కేసు నమోదు చేయడం దారుణం...**
- **రమేష్ కుమార్ రెడ్డిపై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి...**
- **ప్రతిపక్ష హక్కులను అణచివేయడం ప్రజాస్వామ్య వ్యతిరేఖ చర్య...**
- **రాయచోటి లో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు ప్రజాస్వామ్యానికి మచ్చ...**
- **మదనపల్లె పోలీసు స్టేషన్ లో రమేష్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన అనంతరం జరిగిన మీడియా సమావేశం లో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 22

ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ చేసే తప్పులను కానీ, చేస్తున్నటువంటి విధానాలను ప్రశ్నించే బాధ్యత ప్రతిపక్షానికి ఉంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అక్రమంగా కేసు నమోదు చేసి మదనపల్లె పోలీసు స్టేషన్ లో ఉన్న మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డిని పరామర్శించిన అనంతరం శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఇది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఎప్పుడూ ఇలాగనే జరుగుతూ ఉంటుందన్నారు. కానీ కొత్త పక్రియ జరుగుతోందన్నారు. మేము ఏమి చేసినా ప్రశ్నించకూడదు..ఏమైనా చేస్తాం.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అరచకాలు, అత్యాచారాలుపై ప్రశ్నించినా వాటిపైన కేసులు పెట్టం ,ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైల్లో వేస్తామని బెదిరింపులుచేస్తూప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే తత్వం లేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. మీడియా సోదరులనూ బెదిరిస్తున్నారని, ఎవరైనా న్యూస్ ఫార్వార్డ్ చేస్తే వాళ్ళ అంతుచూస్తానని, సోషియల్ మీడియాలో వ్యతిరేఖంగా పోస్టులు పెడితే వాళ్ళను కాలగర్భంలో కలుపుతామని స్వయంగా మంత్రి స్థాయి వ్యక్తే హెచ్చరించడం, ఆ తరహాలో మాట్లాడం చూస్తే ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికి తీసుకెళుతున్నారో అర్థం కావడం లేదన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను , రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను వివరిస్తే అట్ల విమర్శించ కూడదు.. ప్రశ్నించకూడదు..ప్రజలకుతెలియచేయకూడదు..

మా ప్రభుత్వమునే ప్రతిపక్షం వారు పొగడాలంటూ రీతిలోవ్యవహరించడంఎంతవరకుసమంజసమన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగిస్తుంటే వాటిని ప్రశ్నిస్తే తప్పు ఎలా అవుతుందన్నారు.గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పైన చంద్ర బాబు, లోకేష్,పవన్ కళ్యాణ్,టిడిపి నేతలు ఎంతో నీచంగా మాట్లాడారని, సైకో జగన్ అని మాట్లాడారని, సభ్యసమాజం తలదించుకునే విధంగా చెప్పులు చూపించడం, పాతాళ లోకానికి తొక్కేస్తామని అసభ్యకరంగా కూటమి నేతలు దూషించి జగన్ ను , వైఎస్ఆర్ సిపి నాయకులను మాట్లాడారని ఆయన గుర్తుచేశారు. ఆ సమయాలలో తామెప్పుడైనా ఇటువంటి పరిస్థితులు తీసుకువచ్చామా అని ఆయన ప్రశ్నించారు. టి టి పి వాళ్ళు గతంలో వైఎస్ఆర్ సిపి వారిపై చేసిన వ్యక్తిగత దూషణలు, సోషియల్ మీడియాలలో నీచాతి నీచంగా పోస్టులు పెట్టిన వారిపైన ఏ చర్యలు తీసుకుంటారో టిడిపి వాళ్లే చెప్పాలన్నారు. రమేష్ కుమార్ రెడ్డి ని స్టేషన్ లో పెట్టడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నించే వాళ్ళను కొడతాం.. న్యూస్ ను పోస్ట్ లు



పెట్టేవాళ్ళ అంతు చూస్తామని, దాడులు చేస్తాం. .కొడతాం అంటూ బెదిరించే పరిస్థితులు ప్రస్తుతం రాయచోటి లో జరుగుతున్నాయన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదన్నారు. ప్రజాస్వామ్యంలోఅవతలి వారు ఎవరైనా విమర్శలు చేస్తే, ఆ విమర్శలలో ఏముంది.. దాంట్లో తప్పులు ఉంటే మార్పులు సరిచేసుకుని ప్రజలకు మేలు చేసేతత్వం, మంచి బుద్ధితో ఉండాలే కానీ,అలా కాకుండా రాష్ట్ర స్థాయి పదవిలో ఉన్నవారు ఇలా మాట్లాడడంవ్యవహరించడం సమంజసం కాదన్నారు.ప్రజా స్వామ్య విరుద్ధంగా రమేష్ కుమార్ రెడ్డి ఎక్కడా మాట్లాడలేక పోయినా కేసు నమోదు చేశారని, రమేష్ రెడ్డిపైనే అధికార పార్టీ వాళ్ళు అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారిపైన కూడా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరామన్నారు. నిన్న సంఘటనలో ఎటువంటి సంబంధం లేని వండాడి గ్రామానికిచెందిన సర్పంచ్ ముసల్ రెడ్డి, అతని కుమారుడు మరియు మరో 5 మందిపై ఏ విధంగా కేసులు నమోదుచేశారో పోలీసులు వివరణ ఇవ్వాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. వైఎస్ఆర్ సిపి మదనపల్లె నియోజక వర్గ నాయకులు నరేష్ కుమార్ రెడ్డి, పుంగనూరు నేత శ్రీనాధ్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గం నుంచి పలువురు నాయకులురమేష్ కుమార్ రెడ్డి ని పరామర్శించారు.

## పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం.



- **అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే ధ్యేయం.**
- **పిజిఆర్ఎస్ లో 249 అర్జీల రాక..**
- **జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు.**

జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జులై 22.

21.7.25: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు స్వీకరించారు.జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 249 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు.

అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్కాకుండాపరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతోముఖాముఖీగామాట్లాడిఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగాపరిశీలించితమసిబ్బందితోనిర్ణీతగడువులో గాత్వరితగతినపరిష్కరించేలాచర్యలుతీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు.

కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను నిర్ణీత గడువులోపే సత్వరం పరిష్కరించాలి

## బాధితులకు సత్వర న్యాయం అందించండి....

## జిల్లా ఏస్పీ, వి. విద్యాసాగర్ నాయుడు.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి , జూలై 22. జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా, రాయచోటి లో నేడు సోమవారం జిల్లా సూపర్డెంట్ అఫ్ పోలీస్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్సెల్ కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడుఐపీఎస్,పోలీసుఅధికారులకుఆదేశించారు.

అలాగే ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు.వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని సత్వరం న్యాయం చేస్తామన్నారు.

పెద్దమండెం మండలం కలిచర్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీమలచెరువు గంగాధర్ నడవలేని పరిస్థితిలో తన సమస్యను చెప్పుకునేందుకు జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు.

విషయం తెలుసుకున్న ఎస్పీ అతని వద్దకే వెళ్లి సమస్య విన్నారు. అతను ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో అతని సమస్యను పరిష్కరించాలని, ములకలచెరువు సిఐ ని ఆదేశించారు.





జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం ,జూలై 22 .2025

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

- కష్టపడిన కార్యకర్తలకే పార్టీలో మంచి గుర్తింపు
- పార్టీకి నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం.
- ఓడి చెరువు సహకార సొసైటీ అధ్యక్షుడు గా తుమ్మల మహబూబ్ బాషా ప్రమాణ స్వీకార కార్యక్రమం.
- హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రిడాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి






**ఓడిచెరువు, జనసముద్రం న్యూస్, జూలై 22:-**
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఓడీ చెరువు ఎస్సీ కాలనీలో నిర్వహించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఇంటింటి కార్యక్రమంలో ప్రభుత్వం ఏడాది లో చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ ఇంకా అర్హులు ఉంటే సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వాటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం సన్ రే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలో ఉన్న సంజీవ్ ను ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ,మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.
ఓడిచెరువు మండల కేంద్రంలో రహదారిపై మురుగునీరు ప్రవహించడం వల్ల ఇక్కడ నివాసం ఉన్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూర తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ ఏర్పాటు చేసి మురుగునీరు లేకుండా చేయాలని గ్రామస్తులు విన్నవించారు. 2018 లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో అండర్ డ్రైనేజీ మంజూరైనప్పటికీ అది ఇంతవరకు పరిష్కారం కాలేదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా ఓడి చెరువులో అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పలి సింధూరం కోరారు.
ఇంటింటి కార్యక్రమంలో పలువురు పెన్షన్లు,ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఓడి చెరువు ప్రాథమిక సహకార సొసైటీ నూతన చైర్మన్గా ఎన్నికైన తుమ్మల మహబూబ్ బాషా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎస్సీ కాలనీ నుంచి బీసీ కాలనీ,ప్రధాన రహదారి మీదుగా ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ మీదుగా ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయం వరకు భారీ ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు ఊరేగింపుగా ర్యాలీగా తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు తరలిరావడంతో ఓడి చెరువు జనసంద్రంగా మారింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి అందుకు ఉదాహరణ తుమల మహబూబ్ బాషా నే నిదర్శనం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు టిడిపి అండగా ఉంటుందని కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమగ్ర అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు.
కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పెన్షన్ల పెంపు తో పాటు తల్లికి వందనం మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,జగన్ తీసుకొచ్చిన టైటిల్ యాక్ట్ రద్దు , మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు టీచర్ పోస్టుల భర్తీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గత ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశలవారీగా ఇచ్చిన హామీలను 90% నెరవేర్చిందని ఎమ్మెల్యే పల్లె సిందూర తెలిపారు.
ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడునుజీవితాంతంగుర్తుపెట్టుకోవాలని కోరారు. ఓడి చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తగిన గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోఅభివృద్ధిపాలనసాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పోలవరం అమరావతి రాజధాని నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి పోలవరం జీవనాడి అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా 20,000 మంజూరు లో భాగంగా తొలివిడుతుగా అతి త్వరలో ?7,000 రైతు ఖాతాలో ప్రభుత్వం జమా చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణసౌకర్యాన్నికల్పిస్తున్నట్లు వెల్లడించారు.
అనంతరం ప్రాథమిక సహకార సొసైటీ నూతన అధ్యక్షులుగా తుమ్మల మహబూబ్ బాషాతో పాటు డైరెక్టర్లు శంకర్,ముసల్ రెడ్డి తో బ్యాంకు సీఈవో వెంకటాచలం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్లను శంకర్,ముసల రెడ్డి ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నీ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,మాజీజెడ్పిటిసిపిట్టా ఓబుల్ రెడ్డి,కూటమి పార్టీలనాయకులుకార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ .

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 22.**
ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలనుండికుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 98 ఫిర్యాదులు అందాయి.
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారు ని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికికృషిచేయాలని ఎస్పీ సూచించారు.
వినుకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన కొప్పుల కరుణ భర్త ది.18.05.2021 వ తేదీన మరణించడం జరిగింది. ఫిర్యాదికి గల ఇద్దరు కుమార్తెలను వివాహం చేసి పంపించడం జరిగింది. ఫిర్యాదు భర్త చనిపోయినప్పటి నుండి ఫిర్యాదు బావ అయిన కొప్పుల వెంకట్రావు (డాన్ )వేధించడమే కాకుండా కొట్టడం మరియు మా తమ్ముడు చనిపోయాడు మీకు ఇల్లు లేదు, మీకు రావల్సిన పొలం కూడా మీకు ఇవ్వమని ఫిర్యాదినీ కొట్టడమే కాకుండా తిట్టినట్లు, అంతట ఫిర్యాది పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా ఆమె జోలికి వెళ్లొద్దని చెప్పినప్పటికీ ఫిర్యాదిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా లొంగ తీసుకోవాలని ప్రయత్నించుచు ప్రతిరోజు త్రాగి వచ్చి నానా దుర్భాషలాడుతున్నట్లు, అంతట భరించలేక ఫిర్యాది తన పుట్టింటికి వెళ్లినట్లు, విధవరాలు పెన్షన్ కోసం ప్రతి నెలా ఒకటవ తారీఖున దొండపాడు వచ్చి పెన్షన్ తీసుకుని దొండపాడు లో ఉన్న తన సొంత ఇంటికి వెళితే ఫిర్యాది బావ ఫిర్యాదుతో నీకు ఏం సంబంధం ఉందని వచ్చావు ఇల్లు నాది పొలం కూడా నీకు ఏమీ ఇవ్వను నీకు దిక్కు ఉన్న వాడికి చెప్పుకోమని కొట్టడమే కాకుండా ఇంట్లో నుండి బయటకు లాగి ఇంట్లో ఉన్న సామాన్లు బజార్లో పడవేసి కొట్టినట్లు కావున ఫిర్యాది బావ అయిన కొప్పుల వెంకట్రావు నుండి తనకు రక్షణ కల్పించి తగిన న్యాయం చేయవలసిందిగా ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.
బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామానికి చెందినటువంటి మేకల సాంబశివరావు తన పిల్లల చదువు నిమిత్తం మరియు వ్యాపారం కోసం నరసరావుపేట వచ్చి ఉంటున్నట్లు, ది.24/12/2023 వ తేదీన E2ygoఅనే కరెంటు బైకుల కంపెనీ అయిన పంజాబ్ AKKAL- E - Worldప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తో వ్యాపారం చేసుకొనుటకు గాను 20,00,000/- రూపాయలు చెల్లించి డీలర్ షిప్ తీసుకున్నట్లు, కొన్ని రోజులు బాగా వ్యాపారం జరిగిన తరువాత గత 8నెలల నుండి ఎలక్ట్రికల్ వాహనాలు సప్లై చేయకుండా ఇదిగో పంపిస్తాము అదిగో పంపిస్తామని చెప్పి పంపించకుండా ఉన్నట్లు, గత నాలుగు నెలల



నుండి ఫోన్ కాల్స్ కు కూడా సమాధానం ఇవ్వకుండా కొంతమంది కస్టమర్స్ వద్ద కూడ ఆన్లైన్లో డబ్బులు తీసుకుని నరసరావుపేట షోరూం కి వాహనాలు పంపిస్తామని చెప్పి ఇంతవరకు పంపించకుండా సమాధానం చెప్పనట్లు, అంతట ఫిర్యాది మోసపోయినట్లు గ్రహించి సదరు కంపెనీ వారికి డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా వారు ఎటువంటి సమాధానం చెప్పకుండా ఫోన్లు ఆఫ్ చేసుకున్నట్లు, కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.
నరసరావుపేటకు చెందినటువంటి వీర రాఘవులు నర్సరావు పేట పట్టణానికి చెందిన మాజేటి విజయ్ కృష్ణ అను వ్యక్తికి 20,00,000/- రూపాయలు అప్పుగా ఇచ్చినట్లు, మూడు సంవత్సరాలు దాటినను ఇంతవరకు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా అడిగితే 10రోజులు,20 రోజులు అని కాలయాపన చేస్తూ ఇబ్బంది పెడుతున్నట్లు, ప్రస్తుతం ఫిర్యాది పరిస్థితి ఆర్థికంగా బాగాలేక డబ్బులు అడిగితే ఇవ్వకుండా తిడుతున్నందుకు గాను ఈ రోజు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.
పిడుగురాళ్ల పట్టణం నకు చెందిన రిటైర్డ్ ఎలిమెంటరీ స్కూల్ హెడ్మాస్టర్ జనవరి నెల చివరి వారంలో గూగుల్ నందు స్టాక్ అడ్వైజర్ గురించి సెర్చ్ చేయగా ది.02.02.2025 న ఆజాద్ సింగ్ మరియు సుమిత్రా అగర్వాల్ అను వ్యక్తులు రివైవల్ ప్లాన్ అడ్మిన్లుగా ఫోన్లో విడివిడిగా పరిచయం చేసుకొని ఫిర్యాదు వద్ద పెట్టుబడి పెట్టిన దానిపై ప్రతిరోజు 5శాతం నుండి 10 శాతం లాభం తెప్పిస్తామని మోసపూరితంగా ఇరువురు నమ్మ పలికి ఆశ రేకెత్తించి వారు చెప్పిన అకౌంట్ హోల్డర్ పేర్లు, అకౌంట్ నెంబర్లు, బ్యాంకు పేర్లకు డబ్బులు జమ చేయమని కోరినట్లు, డబ్బులు జమ చేయుటకు కస్టమర్ కేర్ వారు రెండు సెల్ ఫోన్ నెంబర్లు, వ్యక్తి పేరు మరియు బ్యాంకు వివరాలు తెలియజేసినట్లు, రివైవల్ ప్లాంట్ పార్టిస్పెంట్స్ ఏ 360 పేరుతో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసినట్లు, అందులో ఫిర్యాదును కూడా గ్రూప్ మెంబర్ గా చేర్చుకున్నట్లు,అంతట ఫిర్యాది 11 దఫాలుగా వారు తెలిపిన వ్యక్తులకు 57,20,000/- లు కట్టినట్లు, ఫిర్యాదు డిపాజిట్ చేసిన మరుసటి రోజు నుండి గ్రూపులో ఫిర్యాదు పెట్టుబడికి ఎంత లాభం వచ్చినది ప్రతి రోజు వాట్సఅప్ గ్రూపు మెసేజ్ ద్వారా తెలియజేసినట్లు, ది.07/04/2025 వ తేదీ నాటికి ఫిర్యాదుకి మొత్తం లాభము 49,08,750/- లు వచ్చినట్లు, ఏ ఏ స్టాక్ లు కొన్నది వివరములతో కన్సాలిడేట్రిపోర్ట్ పంపించినట్లు, ది.07/05/2025 వ తేదీన ఫిర్యాది అసలు పెట్టుబడి మరియు లాభము కలిపి 1,06,28,750/- లు ఫిర్యాదు ఎకౌంటుకు పంపిస్తామని అడ్మిన్ ఆజాద్ సింగ్ మరియుసుమత్రాఅగర్వాల్ ఫోన్ ద్వారా తెలిపినట్లు, అదే రోజున ఫిర్యాదిని రివైవల్ ప్లాన్ వాట్సాప్ గ్రూప్ నందు తొలగించినట్లు, అంతట ఫిర్యాది ది.07.05.2025వ తేదీన అనేకమార్లు అడ్మిన్ ఆజాద్ సింగ్ ఫోన్ కు మరియు సుమత్ర అగర్వాల్ ఫోన్ కు మరియు కస్టమర్ కేర్ నెంబర్ కు ఫోన్ చేయగా మొదటి రోజున యాప్ మెయింటెనెన్స్ లో ఉన్నదనిఅందుమూలముగాపేమెంట్జాప్యమవుతుంది అని తెలిపి తర్వాత రెండు మూడు రోజులు ఫోన్ రింగ్అయినప్పటికీఅవతలివ్యక్తులు స్పందించకుండా ఫిర్యాది నంబర్ ను బ్లాక్ చేసినట్లు,కావున ఆజాద్ సింగ్ సుమత్రా అగర్వాల్ కస్టమర్ కేర్ వ్యక్తులు బ్యాంక్ అకౌంట్లకు డిపాజిట్ చేసిన వ్యక్తులు మొత్తం కుమ్మక్కై మోసపూరిత ఉద్దేశంతో పెట్టుబడి పెడితే అత్యధిక లాభాలు సంపాదించి పెడతామని ఫిర్యాదుని ప్రేరేపించి మోసం చేసినందుకుగాను తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.
రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామానికి చెందిన తోట వెంకటేష్ అను అతనికి కెనడాలో ఉద్యోగ అవకాశం వచ్చినట్లు,కెనడా వెళ్ళడానికి వీసా అవసరమైనందు న హైదరాబాదు నందు ఉంటున్న ఫిర్యాది బావ అయిన జగదీశ్వర రెడ్డి ని సంప్రదించగా అతను హైదరాబాదుకు చెందిన మహమ్మద్ ఖలీల్ ను పరిచయం చేసినట్లు, అంతట మహమ్మద్ ఖలీల్ వీసా ఇప్పించాలంటే 1,50,000/- లు అవుతుందని చెప్పగా ఫిర్యాది దఫాల వారీగా ఫోన్ పే ద్వారా 1,35,000/- లు చెల్లించినట్లు అయితే అతను ఇంతవరకు ఫిర్యాదుకు వీసా ఇప్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మరియు తప్పుడు కాగితాలు సృష్టించి ఫిర్యాదుని మోసం చేసినట్లు, వీసా ఇప్పించపోతే డబ్బులు తిరిగి ఇవ్వమని ఫిర్యాదు అడుగగా బెదిరిస్తున్నందుకు గాను ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్సిబ్బంది సహాయసహాయ సహకారాలు అందించారు.
అదేవిధంగా దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారు లకొరకుపోలీసుఅధికారులుభోజన ఏర్పాట్లు చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం.
# జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్, జూలై 22:**
జిల్లాలో అర్హులైన ప్రతి పేదవానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అందేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.
సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హౌసింగ్ ఫర్ అల్,అందుబాటులో ఉన్న ప్లాట్స్ అర్హులైన వారికి అందించడం,ఆక్రమణకు గురైన స్థలాలను రెగ్యులరైజేషన్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లతో,తహశీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి పేదవానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా అందుబాటులో ఉన్న భూములను ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద కేటాయించాలని అన్నారు. జిల్లాలోని 32 గ్రామాలలో రి-సర్వే చేయాలని ఈ నెలాఖరు లోగా డి



ఎల్ ఆర్ పూర్తి చేయాలని అన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక క్రింద వచ్చిన అర్జీలను కాల పరిమితి మించకుండానే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా అర్జీదారులతో స్వయంగా మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,సర్వే ల్యాండ్ ఎడి విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం.

- -గ్రామాలు పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యం శ్రేయస్కరం.
- -ప్రతి ఒక్కరి ఆరోగ్యాలను కాపాడుకుందాం..
- -ప్రతి ఒక్కరూ చెయ్యి కలిపి సమిష్టిగా ప్లాస్టిక్ నివారిద్దాం.
- -ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ .



**కుందుర్పి జులై 22 (జన సముద్రం న్యూస్)బీ**
ప్లాస్టిక్ రహిత సమాజంను నిర్మిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ,మమత పేర్కొన్నారు. ప్లాస్టిక్ వియోగం అధికంగా పెరిగి పోయిందని, ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ ను మన జీవితాల నుంచి ప్రతి ఒక్కరు నిషేధించి ,ప్రతి ఒక్కరి ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరు ఇకనైనా హార్దిశగా ముందుకు పయనించాలని , అందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి సమిష్టిగా ప్లాస్టిక్ ను నిర్మూలించి స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మిద్దాంపేర్కొన్నారు. సోమవారం వారం నేడు స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్చాంధ్ర.. స్వచ్ఛ దివస్ లొ పాల్గొని ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలనికోరారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తులు అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు..
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. ప్లాస్టిక్ వినియోగించడం వల్ల క్యాన్సర్ సోకే ప్రభావం ఉందని గుర్తు చేశారు. తద్వారా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్నుయోగాన్ని విడనాడాలని, ప్రతి ఒక్కరు బట్టలు, పేపర్ సంచులను వినియెగించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగినప్పుడే అరికట్టడం సాధ్యమని ఆ దిశగా ముందుకు పైనించాలని ప్రిన్సిపాల్ అవగాహన కల్పించి, విద్యార్థులకు జన జాగృతి చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి అనారోగ్యాలు మన ధరిచేరకుండా ఉంటాయానిచెప్పారు., తద్వారా గ్రామ పరిశుభ్రత కోసం బాధ్యత కలిగిన పౌరులుగా సమాజం నుంచి పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించి, మన వంతుగా సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం లొ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# స్కూలు పిల్లల్ని తరలిస్తున్న ఆటోను ఢీకొట్టిన స్కూల్ బస్సు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 22:-**
తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలం, ముదివేడు క్రాస్ లో సోమవారం సాయంత్రం విశ్వం స్కూలు బస్ మోడల్ స్కూల్ పిల్లలను తరలిస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముదివేడు మోడల్ స్కూల్ విద్యార్థులు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సిఐ సత్యనారాయణ కథనం.. విశ్వం స్కూల్ బస్ ముదివేడు క్రాస్వద్దకురాగానే ఆటోను బస్ డీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన శివమణి, పల్లవి, లహరి, కేశవ, యశ్వంత్, మంజుల తదితరులను కురబలకోట108 పైలెట్ మస్తాన్, ఈఎంటి బావాజాన్ లు హుటా హుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తంబళ్లపల్లె టిడిపి పరిశీలకులు కార్వాన్ మల్లికార్జున నాయుడు, వై జి సూరి, రూరల్ సర్కిల్ సీఐ



సత్యనారాయణ ఆసుపత్రి వద్దకు చేరుకుని అత్యవసర విభాగంలోచికిత్సపొందుతున్న పిల్లలని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. దీంతోప్రాణాపాయంతప్పి విద్యార్థులు కోరుకుంటున్నారు.

# రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన దుర్గారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 22**
మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్ కి మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడిపి నాయకులు, కార్యకర్తలు కొమెర శ్రీను, ఉప్పుతోళ్ళ దుర్గారావు, వేముల బాలస్వామి, బత్తుల దుర్గారావు, బత్తులమల్లికార్జున,దేరంగులసైదులు,దేరంగులవెంకటేష్, నర్రా రాముడు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ మంచి వారియర్ ని కోల్పోయింది : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 22:**
మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతల మండలం పాల్వాయి గేటు గ్రామంనకు చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు ఆదివారం గుండెపోటు తో మరణించటం జరిగింది.
తమ పార్టీ కార్యకర్త చనిపోయిన విషయం తెలుసుకున్న మాచర్లనియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హుటాహుటిన పాల్వాయి గేటు గ్రామంనకు చేరుకొని నంబూరి శేషగిరిరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఓ మంచి వారియర్ ని



కోల్పోయిందని కన్నీటి పర్యంతం అవుతూ అన్నారు.

# "సూపర్ మ్యాన్ ఎవరు?" - గౌరి శంకర్ ఇన్ఫ్రా పై మాజీ మంత్రి ఘాటు విమర్శలు

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి,జూలై 22 హుస్సేన్ )

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఏ ఐ సీ సీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మ దిన వేడుకలను ఘనంగ నిర్వహించారు.

సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి కేక్ కట్ చేశారు.

మల్లికార్జున ఖర్గే నాయకత్వం వర్ధిల్లాలి రాహుల్ గాంధీ. నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

అనంతరం మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

జగిత్యాల మున్సిపాలిటీ లో 15.6 కోట్లతో వివిధ వార్డుల్లో పనులు చేపట్టేందుకు స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లభిస్తుంది అని గతంలో లేఖ కూడా రాశాను.

సింగిల్ ప్యాకేజ్ గా రూపొందించి పనులు చేపట్టడంతో స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశం లేదు. కేవలం 15 శాతం మాత్రమే బీట్ రోడ్డు తో స్పెషల్ గ్రేడ్ కాంట్రాక్టర్లు హాట్ మిక్స్, వెట్ మిక్స్ ప్లాంట్ ఉన్న వారు మాత్రమే పాల్గొనే అవకాశం లభించడంతో

స్థానికులు కాంట్రాక్ట్ లో పాల్గొనే అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యంతరం వ్యక్తం తెలిపినం.

సహజంగా టెండర్ ఫార్మాలిటీస్, అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతనే వర్క్ ఆర్డర్ జారీ చేయాలి. ఏవిధమైన టెండర్ అగ్రిమెంట్ కాలేదు.. ఎటువంటి వర్క్ ఆర్డర్ లేకుండా పది వార్డుల్లో పనులు జరుగుతున్నాయి.

మున్సిపల్ అధికారులు మార్కెట్ ఇస్తున్నారా. లేక



కాంట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకుండా పనులు చేస్తున్నారా.లేక మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు చేస్తున్నారా

ఆన్లైన్ లో ఇంజనీరింగ్ అధికారులు ధృవీకరణ లేకుండా పనులు చేపట్టడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అగ్రిమెంట్ లేకుండా.పనులు చేపట్టడం సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను ఎన్నడు చూడలేదు

గౌరి శంకర్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఎవరు.. వారికి ప్రభుత్వ నిబంధనలు వర్తించవా చట్టంలో ప్రత్యేక మినహాయింపు ఏమైనా ఇచ్చారా.

**సూపర్ మ్యాన్ ఎవరు..?**

జగిత్యాల పట్టణంలో పది వార్డుల్లో పనులు జరుగుతున్నాయి

రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో జగిత్యాల మున్సిపాలిటీలో మార్పు వచ్చింది అనుకున్నాం. కానీ గత బీఆర్ఎస్ పాలన మున్సిపాలిటీ గానే కనపడుతోంది.

ప్రత్యేక అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నియమ నిబంధనలను అనుగుణంగా పనులు జరుగుతాయి ఆశిస్తే గత బీ ఆర్ ఎస్ పాలన కనపడుతుంది.

జగిత్యాల మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో కలెక్టర్ పర్యవేక్షించాలి

జగిత్యాల జిల్లా లో ఎటువంటి అగ్రిమెంట్ లేకుండా, వర్క్ ఆర్డర్ జారీచేయకుండా చేపడుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి లేఖా ద్వారా తీసుకెళ్తున్న.

ఇంజనీరింగ్ అధికారులు స్పందించి, అగ్రిమెంట్ పూర్తి అయితే మీడియా ఎదుట అగ్రిమెంట్ పేపర్లు ప్రవేశపెట్టాలి

అగ్రిమెంట్ అయింది ఎప్పుడూ వర్క్ ఆర్డర్ ఎప్పుడూ ఇచ్చారు..అధికారులు చెప్పాలి

ఏ విధమైన వర్క్ ఆర్డర్ లేకుండా పనులు జరుగుతున్నాయా.

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తుంటే జగిత్యాల మున్సిపాలిటీ మాత్రం ప్రభుత్వం మారిన తర్వాత కూడా జగిత్యాల మున్సిపాలిటీలో మార్పు రాకుంటే ఎలా

అగ్రిమెంట్ లేకుండా.వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టవచ్చా అధికారులు చెప్పాలి

గౌరి శంకర్ ఇన్ఫ్రా లిమిటెడ్..ఎవరు..

చట్టాలకు అతీతంగా వ్యవహరించే ఈ సూపర్ మ్యాన్ ఎవరు అధికారులు బయటకు తీయాలి కలెక్టర్ విచారణ చేపట్టాలి..బాధ్యుల పై చర్యలు చేపట్టాలి.

కార్యక్రమంలో బండ శంకర్ కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, కొంద్ర జగన్, పూర్ణ చందర్ రెడ్డి, షేక్ చాంద్ పాషా, మన్సూర్, మున్నా,నేహాల్, పుప్పాల అశోక్, రఘు,రజనీకాంత్ , గుండ మధు , హరీష్ , రాజేశ్ , ప్రదీప్ , అభి , సాయి , వివిధ హొదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# సుదీని రుక్కమ్మ మృతి బాధాకరం:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



జనసముద్రం న్యూస్ జూలై 22: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సూదిని కృష్ణారెడ్డి మాతృమూర్తి రుక్కమ్మ దశదినకర్మలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని, రుక్కమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుక్కమ్మ మృతి చాలా బాధాకరమని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకొని,ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు,పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,బొడ్డుపల్లి జయంత్,లోకసాని శ్రీనివాస్ రెడ్డి,దుబాయ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడ్త్య రమేష్ కు ఆహ్వానపత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



జనసముద్రం న్యూస్ జూలై 22: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని తిప్పలనేని గౌరారంలో నిర్వహించబోయే శ్రీ శ్రీ పెద్దమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ కు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు.

# డిండి ఎస్ఐగా బాలకృష్ణ

జనసముద్రం న్యూస్ జూలై 22: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా సిహెచ్ బాలకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.




# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు




సత్యసాయి జిల్లా(కదిరి తాలూకా )తలుపుల మండలం (జనసముద్రంన్యూస్ )

రూ, 25,070/-, నగదు 7మంది అరెస్టు.. 5 బైకులు, 6 సెల్ ఫోన్స్ మరియు 52 పేక ముక్కలు స్వాధీనం..

జిల్లాఎస్పీవి.రత్నఆదేశాలతో.తలుపులమండలం ఏనుములదొడ్డివారిపల్లి గ్రామశివారులో ఉన్న వాసుదేవరెడ్డి మామిడి తోట దగ్గర పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐ నరసింహుడు తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు.

పేకాటఆడుతున్న7 మందిని అరెస్టు చేయడంతో పాటు రూ,25,070/- నగదు, 5 బైకులు, 6 సెల్ ఫోన్స్ మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లుఎస్సై నరసింహుడు తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

## పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్

జనసముద్రంన్యూస్ జూలై 22 నల్గొండ జిల్లా. దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని పి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ గారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నియోజకవర్గ అన్ని మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, వరి ధాన్యం క్వింటాలుకి 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి వివిధ పథకాలు





ఇప్పటికే ప్రజలకు అందించామని ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు.

అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఏ అభ్యర్థిని ఎంపిక చేస్తుందో అందరూ కలిసి ఆ అభ్యర్థిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పైన ఉందని అన్నారు అవకాశాలు రాని నాయకులకు ఏదో ఒక విధంగా కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని, ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నా పైన ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల కాంగ్రెస్పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా యంగల

బోనకల్, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జులై 22:

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులుగా కలకోట గ్రామానికి చెందిన యంగల ఆనందరావు ఎన్నికయ్యారు. 1992లో ఏ ఐ ఎస్ ఎఫ్ మధిర మండల కార్యదర్శిగా, 1995 మధిర డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైయ్యారు. 1997 లో ఏ ఐ ఎస్ ఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1998 మధిర ఏ ఐ వై ఎఫ్ మధిర నియోజక వర్గ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1999 లో వ్యవసాయ కార్మిక సంఘం(ఏ ఐ కె ఎస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గా ఎన్నికయ్యారు. 2001 డి హెచ్ పి ఎస్( దళిత హక్కుల పోరాట సమితి) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1998, 2001, 2005, 2007, 2009, 2012, 2015, 2016, 2018 ల లో వరుసగా సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. 2019 మొదటి సారి సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 2022, 2025 లలో సిపిఐ మండల కార్యదర్శి గా ఆనందరావు వరుసగా ఎన్నికయ్యారు. చివరిగా మధిర లో రెడ్డి గార్డెన్ లో ఈ నెల 18, 19న సిపిఐ జిల్లా మహాసభలలో ఆనందరావుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గా చోటు దక్కింది.విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించి విద్యార్థులు సమస్యలు పరిష్కరించాడు. సిపిఐ నాయకుడిగా స్థానిక సమస్యలపై అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాడు. విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, దళిత నాయకుడిగా ఇటు ప్రజల మెప్పు తో పాటు జిల్లా పార్టీ పొందగలిగాడు. తెలంగాణ ఉద్యమంలో పలు మార్లు అరెస్టయి, వివిధ సందర్భాలలో జైలుకు సైతం వెళ్లడం జరిగింది. బోనకల్ సిపిఐ కార్యదర్శిగా మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడి శ్రమించారు. అటు సోదర పార్టీ సిపిఎం తో పాటు కాంగ్రెస్, టీఆర్ఎస్ తోనూ ఆయన మైత్రి కొనసాగించి అందరి మన్ననలు పొందారు. ఖమ్మం సిపిఐ జిల్లా కౌన్సిల్ లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యవర్గసభ్యులుగా ఆయన ఎన్నికావడం పట్ల సిపిఐ జిల్లా నాయకులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, జక్కుల రామారావు, సహాయ



కార్యదర్శి బుర్రి నాగేశ్వరావు, మండల కార్యవర్గ సభ్యులుఆకెనపవన్,సిపిఐగ్రామ శాఖ కార్యదర్శులు, సీపీఎం నాయకులు, ఆయా పార్టీ నాయకులు తదితరులు ఆనందరావును కలిసి అభినందించారు. యంగల ఆనందరావు మాట్లాడుతూ..

అత్యంత ప్రాధాన్యత కలిగిన సిపిఐ జిల్లా కార్యవర్గంలో తనను ఎన్నుకున్న జిల్లా మహాసభల ప్రతినిధులకు,జిల్లా కౌన్సిల్ కి ఆయన ధన్యవాధాలు తెలియజేశారు. మున్ముందు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. యువతను ప్రోత్సహించడం తో పాటు కమ్యూనిస్టు పార్టీ లో రాణించేలా కృషి చేస్తానని తెలిపారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram